వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 23, ఫిబ్రవరి 2024 16 పేజీలు

## సమ్మక్క సారలమ్మ దీవెనలు.... ప్రజలందరిపై ఉండాలి

వివరాలు 16 లో..



- మేడారంకు అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు
- సెంట్రల్ యూనివర్సిటీకి సమ్మక్క సారలమ్మ నామకరణం
- ఇప్పటికే 337 ఎకరాల భూమిని సేకరణ చేశాం
- దీనికి గాను రూ.900ల కోట్లు మంజూరు చేసిన మోడీ ప్రభుత్వం
- కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

# ఆదిపరాశక్తి.. అవతరించిన వేళ



- పుడమి తల్లిపై పులకరించిన పున్నమి వెన్నెల
- వనం నుండి జనంలోకి చేరిన సమ్మక్క
- డోలు వాయిద్యాలు, మేళతాళాలు, తుపాకీ కాల్పులతో నడుమ గుట్ట నుండి గద్దెకు
- భక్తుల పుణ్యస్నానాలతో పులకరించిన జంపన్నవాగు
- ప్రభుత్వం తరుపున మొక్కులు సమర్పించిన మంత్రులు, కలెక్టర్ త్రిపాఠి
- నేడు ముక్కోటి తల్లులకు భక్తుల మొక్కులు

**మేడారం, ప్రభాతవార్త :**

కోట్లాది మంది భక్తులు కోరిన కోరికలను తీర్చే సమ్మక్క తల్లి ఆదిపరాశక్తి అవతరించెను. రెండు రోజులుగా ఎప్పుడా అని భక్తులు ఎదురుచూస్తున్నారు. బుధవారం రోజున సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు, జంపన్నలు గద్దెలకు చేరారు. సమ్మక్కను గురువారం రాత్రి తరలించుటకు చిలకలగుట్టకు పూజారులు చేరారు. ఊరిలోని సమ్మక్క గుడికి అడేరాలు (దేవుని కండలు)లతో సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన మునేందర్ ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆడబిడ్డలు, ముత్తైదువులు నూతన వస్త్రాలను ఆడబిడ్డకు సమర్పించి పూజార్లతో పాటు డోలు వాయిద్యాలతో గుడికి పయనమయ్యారు. సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి అక్కడి నుండి డోలు వాయిద్యాలతో ఊరిలోని గుడికి వెళ్ళారు. సమ్మక్క దేవత ఆగమనానికి ముందుగా...

వివరాలు 2 లో..









# ఆదిపరాశక్తి అవతరించిన వేళ...

మొదటి పేజి తరువాయి :

ఆడబిడ్డకు సమర్పించి పూజార్లతో పాటు డోలు వాయిద్యాలతో గుడికి పయనమయ్యారు. సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి అక్కడి నుండి డోలు వాయిద్యాలతో ఊరిలోని గుడికి వెళ్లారు. సమ్మక్కదేవత ఆగమనానికి ముందుగా దేవుని కుండలను గుడిలో ఉంచి దూప, దీప నైవేధ్యం చేశారు. ఆ తరువాత గద్దెలకు చేరుకుని పసుపు, కుంకుమలు పెట్టి మొక్కులు సమర్పించారు. దేవుని కుండలను ఊరేగింపుగా తీసుకుని వెళ్తున్న తరుణంలో పూజార్ల ఇండ్లలోని ముత్తైధువులు, ఆడబిడ్డలు, నీళ్ళారపోసి దీవెనలు అందుకున్నారు.

**-చిలకలగుట్టకు వెళ్ళిన పోలీసు రోప్‌పార్టీ బలగాలు**

సమ్మక్క దేవతను తీసుకువచ్చేందుకు రోప్ పార్టీ పోలీసులు, అభ్యుదయ సంఘం సభ్యులు తుడుందెబ్బ నాయకులు, పూజార్లు, గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత చిలకలగుట్టకు చేరారు. బందోబస్తు కోసం జిల్లా ఎసీపన ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాలను మొహరించారు. హైమస్ లైట్ల నడుమ ప్రభుత్వం తరుపున అదికారికంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





ఐటిడిఏ పీవో అంకిత్, అదనపు కలెక్టర్ శ్రీజ, మరికొందరు అదికారులు మంత్రి సీతక్క గుట్టకు చేరుకున్నారు. భారీ ఎత్తున బలగాలు మొహరించడంతో భక్తులు దగ్గరికి రాకుండా నిరోధించ గలిగారు. గుట్ట నుండి సమ్మక్క కిందకు రావడానికి సుమారు 2 గంటల సమయం పడుతుంది. ఈ విషయం తెలుసుకున్న భక్తులంతా పొలాలో నుండి చిలకలగుట్టకు చేరేందుకు ప్రయత్నించారు. లక్షలాది మంది భక్తులు చిలకలగుట్టకు చేరుకుంటే దేవత ఆగమనానికి కష్టంగా మారుతుంది. ముందు జాగ్రత్త చర్యగా పోలీసు అధికారులు పటిష్ట బందోబస్తును చేపట్టారు.



**-వనం నుండి జనంలోకి చేరిన సమ్మక్క**

కోట్లాది మంది భక్తులు కోరిన కోరికలు తీర్చే ఆదిపరాశక్తి అయిన సమ్మక్క తల్లి చిలకలగుట్టలో కొలువు దీని ఉంది. గురువారం రాత్రి అడవి నుండి ప్రభుత్వ లాంఛనాలతో గద్దెలకు చేరుకున్నారు. కోట్లాది మంది భక్తులు



సమ్మక్క తల్లి రాకతో తనివితీరా మొక్కులను సమర్పించుకున్నారు. చిలకలగుట్ట నుండి మొదలుకొని గద్దెల వరకు కూడా రోడ్లన్ని భక్తులతో నిండిపోయాయి. ఇసుక పోస్తే రాలని విధంగా భక్తజనుల రాకతో అతలా కుతలం అయిపోయింది

**-నేడు ముక్కోటి భక్తులు తల్లులకు మొక్కులు**

సమ్మక్క సారలమ్మ తల్లులు గద్దెలకు చేరిన మరుసటి రోజే శుక్రవారం రోజున మొక్కులు చెల్లించుకుంటారు. తెలంగాణ రాష్ట్రమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి వచ్చిన కోట్లాది మంది భక్తులు మొక్కులను సమర్పించుకుని తనివితీరా పూజలు చేస్తారు. వెళ్ళొస్తాం అమ్మ .. మమ్మల్ని దీవించవమ్మ .. చల్లంగా ఉన్నట్లయితే మళ్ళొచ్చే జాతరకు గద్దెలకు చేరుకుంటామని మొక్కులు ఇచ్చి పిల్లా పాపలతో మూట ముళ్ళె సర్దుకొని శుక్రవారం సాయంత్రం గమ్యస్థానాలకు చేరుకుంటారు.

## మరో రెండు గ్యారంటీల అమలు

**-27 లేదా 29వ తేదిన ప్రారంభం**

**-గృహజ్యోతి, గ్యాస్‌సిలెండర్ పథకాలకు ఏర్పాట్లు**

**-విధి విధానాలపై కేబినేట్ సబ్ కమిటీతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

గృహ జ్యోతి రూ.500లకు గ్యాస్‌సిలిండర్ పథకాల అమలుకు వెంటనే సన్నాహాలు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27వ తేది లేదా 29వ తేదిన ఈ రెండు పథకాలను ప్రారంభి ంచాలని సూచనప్రాయంగా నిర్ణయించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ లబ్ధి జరిగేలా చూడాలని ముఖ్య మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గురువారం సచివలయంలో



ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టివిక్రమార్కతో కలిసి కేబినేట్ సబ్ కమిటీతో సమీక్ష నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్, కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగుగేటి శ్రీనివాస్‌రెడ్డి, ముఖ్యమంత్రి సలహా దారుడు వేం.నరేందర్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందించే మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీ, పరిమితిని రూ.5లక్షల నుండి రూ.10లక్షలకు పెంచే పథకాలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఇప్పుడు మరో రెండు గ్యారం టీలుగా గృహ జ్యోతి గ్యాస్‌సిలిండర్ పథకాలను అమలు చేయాలని సీఎం నిర్ణయించారు. ఈ రెండు పథకాల అమలుకు సంబంధించిన ఏర్పాట్లు, అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించారు.

## నేడు మేడారానికి సీఎం, గవర్నర్ రాక

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఆసియా ఖండంలోనే కుంబమేళ జాతరగా పేరున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర తల్లుల దర్శనానికి రావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన మంత్రి సీతక్క, కొండా సురేఖలు సీఎం రేవంత్‌రెడ్డిని గవర్నర్ తమిళసైని ఆహ్వానించిన విషయం విధీతమే దర్శ నానికి వస్తానని సీఎం రేవం త్‌రెడ్డి మాట ఇచ్చిన నేప థ్యంలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి అను ముల రేవంత్‌రెడ్డి మేడారానికి



రానున్నారు. అదేవిధంగా రాష్ట్ర గవర్నర్ తమిళసై సైతం తల్లుల దర్శనానికి రావడంతో పోలీసు ఉన్నతాధికారులు భారీ బందో బస్తు, భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం, గవర్నర్ రాకతో సాదారణ



భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా ప్రత్యామ్నయ మార్గాల అన్వేషణ కోసం మంత్రి సీతక్క, ఉన్నతాధికారులు పోలీసులతో రివ్యూ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం పక్షాన అధికారికంగా సీఎం రేవంత్‌రెడ్డి, గవర్నర్ తమిళసై రావడం కాంగ్రెస్ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భక్తులు సైతం సీఎం రాక కోసం ఎదురు చూడటం విశేషం.

## భక్తులకు తప్పని తిప్పలు

**వరుసగా మూడు రోజులు ట్రాపిక్ జామ్**

**గంటల కొద్ది క్యూలైన్లలో..**

**ప్రతీ జాతరకు ఈవే సమస్యలు**

వరంగల్, ప్రభాతవార్త :

మేడారం మహాజాతరకు వచ్చే భక్తులకు తిప్పలు తప్పడం లేదు. ప్రతీసారి కోట్లాది రూపాయాల వ్యయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నా.. భక్తులకు సదుపాయాలు కల్పించడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎన్ని రివ్యు మీటింగ్‌లు పెట్టినా ఆచరణలో మాత్రం వారు ఫెయిల్ అయ్యారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మౌలిక సౌకర్యాలు, ట్రాఫిక్ జామ్, క్యూలైన్లలో గంటల కొద్ది నిలుచొవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతరలో భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.

**ట్రాపిక్ జామ్..**

మేడారం జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. వరుసగా మూడు రోజులు ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ట్రాఫిక్ కష్టాలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు ప్రకటించిన అధికారులు అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపణలు వినవస్తున్నాయి. ఆరేపల్లి నుంచి పస్రా వరకు రహదారి రద్దీగా మారింది, దీంతో హైవేపై రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతుండడంతో ట్రాఫిక్ కష్టాలు మొదలయ్యాయి. ఇక్కడ వాహనాల తాకిడితో ట్రాఫిక్ జామై ఇబ్బంది పడుతున్నారు. అలాగే మహ్మద్‌గౌస్‌పల్లి, మల్లంపల్లి మధ్య మంగళవారం జరిగిన ట్రాక్టర్, ఆర్టీసీ బస్‌ఢీ కొనడంతో రెండు గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపొయింది. దాదాపు రెండు గంటల పాటు కొన్ని వందల వాహనాలు ఎక్కడికక్కడ నిలచిపోయి ట్రాఫిక్ జామ్ అయింది. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు, అసౌకర్యానికి గురుయ్యారు. అలాగే గురువారం కూడా ఇదే తంతుకొనసాగింది. తెల్లవారుజామున రెడ్డిగూడెం నుంచి జంపన్న వాగుకు చేరుకునేందుకు భక్తులకు ఇబ్బందులు తప్పలేదు. ప్రైవేటు వాహనాలు, ద్విచక్ర వాహనాలు ఈ దారుల్లోకి రావడంతో భక్తులు నడవడానికి కూడా వీల్లేకుండా పోయింది. వాస్తవానికి ఈ రూట్లలో వాహనాలు వెళ్లడానికి అనుమతి లేదు. ట్రాఫిక్‌ను నియంత్రిచడంలో పోలీస్ ఫెయిల్యూర్ కొట్టిచ్చినట్లు కన్పించింది.

**చాంతాడంత క్యూలైన్..**

సమ్మక్క-సారక్క అమ్మల దర్శనానికి క్యూలైన్లలో నిలబడి నరకాన్ని చూస్తున్నామని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాంతాడంత క్యూలైన్లు..అనేక మెలికలు తిరిగి ఉండే ఈ క్యూలో ఒక్కసారి చిక్కుకుంటే మధ్యలో వెనక్కి తిరిగిరావడంతో కష్టామే.. మధ్యలో బయటకు వచ్చేందుకు దారిలేక భక్తులు అనేక అవస్థలు పడుతున్నారు. గంటల తరబడి వేచి ఉండడంతో గాలిసరిగా ఆడదు..దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల అవస్థలు అంతా ఇంతకాదు. ఇందులో నిల్చున్న భక్తులు అస్వస్థతకు గురైతే తక్షణం వైద్య సదుపాయం అందించే ఏర్పాట్లు కూడా చేయలేదు. గతంలో ఈ క్యూలైన్ల నుంచి కష్టపడి బయటకు తీసుకవచ్చేలోగా వారి ఆరోగ్య పరిస్థితి క్షీణించి మృత్యువాత పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి మిగతా రెండు రోజులైన ఇబ్బందులు తొలగించాలని భక్తులు కోరుతున్నారు.

## మేడారంలో జాతరలో విషాదం

**-జంపన్నవాగులో ఒకరు మృతి**

మేడారం (గణపురం), ఫిబ్రవరి22 ప్రభాతవార్త :

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర జంపన్నవాగులో గురువారం సాయంత్రం విషాదం చోటుచేసుకుంది. కుటుంబసభ్యులతో కలిసి అమ్మవాళ్ళకు మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చిన భక్తుడు జంపన్నవాగులో స్నానం చేస్తుండగా కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన కురుమా సాయిలు(35)కు గుండెపోటు రావడంతో అక్కడే మరణించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. జాతరలో తమ వ్యక్తి మరణించడంతో కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు

## భారమవుతున్న బాల్యం

**-ఎండలో చిద్రమవుతున్న చిన్నారుల బతుకులు**

**-చోద్యం చూస్తున్న అధికారులు**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

తల్లిదండ్రులకు బాల్యం భారమవుతుందా... అనే చందంగా చిన్నారులకు వేశాదారణ వేసి మహాజాతర మేడారంలో ఎండలో నడిరోడ్లపై పిల్లలను నిలబెట్టి పైసలు వసూలు చేస్తున్న సంఘటనలు కోకొల్లలుగా కనిపిస్తున్నాయి. గత వారం రోజుల నుండి మేడారం జారలో చిన్నపిల్లలను అడ్డుగా పెట్టుకొని రోజంతా ఎండలో నిలబెట్టడం పలు వేశాదారణలు పిల్లలు వేస్తూ చదువుకునే పిల్లల బాల్యాన్ని చిద్రం చేస్తున్న తల్లిదండ్రులపై చర్యలు తీసుకొని నివారించాల్సిన అధికారులు చోద్యం చూడటం విశేషం. ఎండలో చిద్రమవుతున్న చిన్నారుల బ్రతుకులను ఇప్పటికైనా అధికారులు వారి తలిదండ్రుల భారి నుండి పిల్లలను కాపాడాలని ఉన్నతాధికారులను భక్తులు కోరుతున్నారు





# ముల్కనూర్‌లో గుర్తు తెలియని మృత దేహం

భీమదేవరపలి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :
ముల్కనూర్‌లో గుర్తు తెలియని మృత దేహం లభ్యమయ్యింది. స్థానిక ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం ముల్కనూర్ బతుకమ్మ బండకు వెళ్లే దారిలో మురుగు కాలువలు మృత దేహం పడి ఉండడంతో మృతుడు కరీంనగర్ వాసి అనిల్ రెడ్డిగా మృతుడి సహచరులు తెలిపారని, మృతదేహాన్ని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# మేడారంలో కొడ్వటూరు వాసి మృతి

బచ్చన్నపేట, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :
మండలంలోని కొడ్వటూరు గ్రామానికి చెందిన చింతల కొమురయ్య(60) గురువారం మేడారంలోని జంపన్నవాగు సమీపంలో గుండెపోటుకు గురై మృతిచెందాడు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు కొమురయ్య కుటుంబ సభ్యులతో కలిసి మేడారం సమ్మక్క సారలమ్మను దర్శించుకునేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో గురువారం వాగుసమీపంలో గుండెపోటుతో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. దైవదర్శనం కోసం వెళ్లి అకస్మాత్తుగా మృతిచెందడంతో కొమురయ్య కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుడికి భార్య కనకవ్వ, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# మొక్కులు చెల్లించుకున్న జంగా రాఘవరెడ్డి



ప్రభాతవార్త- బాలసముద్రం:
మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో చిన్నబాబు ఏర్పాటు చేసిన మేడారం సమ్మక్క-సారలమ్మ దేవతలను డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ వనదేవతను ప్రార్థిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సు:ఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, ఉండాలని మనస్ఫూర్తిగా అమ్మవార్లను వేడుకున్నారు. గత పది సంవత్సరాలలో రాష్ట్రంలో, కేంద్రంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నాయి కాని విభజన చట్టంలో ఉన్నటువంటి ఏ ఒక్క హామీల గురించి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రశ్నించలేదన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు నెలలు కాకముందే మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పీఎం నరేంద్రమోడిని కలిసి తెలంగాణకు ఇవ్వలసిన హామీలను తక్షణమే ఇవ్వాలని ప్రశ్నించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి కావాలని ఆ వనదేవత సమ్మక్క-సారలమ్మను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సద్దాం, హుస్సేం, వెలర్ ఎంపిటిసి బల్తరి సంపత్, జోడుముతుల సంపత్, తిరుపతిరెడ్డి, వార్డు మెంబర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత మార్కుల పరిశీలన

త్రిపురారం,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:



పదవ తరగతి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించేందుకు అంతర్గత మార్కులు కీలకమని పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు రమావత్ రవి నాయక్ అన్నారు. మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషతన ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు అంతర్గత మార్కుల పరిశీలనలో భాగంగా తనిఖీ బృంద సంభ్యులతో కలిసి ఫార్మేటివ్ పరీక్షలలో పొందిన మార్కులు,కృత్యాధార,వ్రాతపూర్వక పనులతోపాటు విద్యార్థులు చదవడం, రాయడం,ప్రాజెక్టు పని భాగంగా సేకరించి రూపొందించిన తదితర అంశాలలో విద్యార్థుల ప్రతిభ ఆధారంగా మార్కులు వేశారా, లేదా అనే విషయాలను పరిశీలించారు. పదవతరగతి వార్షిక పరీక్షల ఫలితాలలో ప్రభావితం చూపగల అంతర్గత మార్కుల పారదర్శక నమోదు కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు శ్రీనివాస్,సింహాద్రి,పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ,సైదయ్య,మక్లా నాయక్, అంజమ్మ, సైదులు,దశరథ నాయక్, శ్రీనివాస్,శ్రీదేవి,లింగయ్య, జ్యోతి,తిరుపతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష ప్యాడ్‌లు,పెన్నులు పంపిణి

ఆత్మకూరు,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:
మండలంలోని కందగట్ల గ్రామానికి చెందిన శిగ మహేష్ తన తండ్రి శిగ వీరయ్యగౌడ్ జ్ఞాపకార్థం స్థానిక జెడ్‌పిహెచ్ఎస్‌లో విద్యార్థులకు అవసరమయ్యే పరీక్ష ప్యాడ్‌లు,పెన్నులను అందజేశారు. గురువారం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతోపాటు,మెరిట్ విద్యార్థులకు 4 వేల రూపాయల విలువగల ప్యాడ్‌లు,పెన్నులు,పెన్సిల్స్ తదితర సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.మురళి,ఉపాధ్యాయుల బృందం ఎం.శేఖర్,లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఉపాధి గ్రామ సభలు

త్రిపురారం,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాలలో కూలీల వలసల నివారణతోపాటు వనరుల సృష్టి ప్రధాన అంశంగా పని చేస్తున్న ఉపాధిహామి పథకంలో చేపట్టిన పనులను జవాబుదారితనంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు సామాజిక తనిఖీలు చేపడుతున్నట్లు ఇంచార్జ్ ఎంపిడివో వాసంశెట్టి సత్యప్రభ అన్నారు.గురువారం స్థానికంగా ఎపివో ఎన్.శ్యామలతో కలిసి మాట్లాడుతూ 13వ విడత సామాజిక తనిఖీల్లో భాగంగా 2022 మార్చి నుండి 2023 మార్చి వరకు మండలంలోని 32 గ్రామ పంచాయతీలలో సుమారు 1.60 కోట్ల రూపాయల విలువతో చేపట్టిన 543 పనులను ఎస్ఆర్‌పి రాజు ఆధ్వర్యంలో పదిమంది డిఆర్పీల పర్యవేక్షణలో 17మంది విఎస్ఏలు ఆయా గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పనులను పరిశీలతో పాటు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పని ప్రదేశాల పరిశీలతోపాటు పని కొలతలు,మస్టర్ నిర్వహణ,కూలీల డబ్బుల చెల్లింపు తదితర అంశాలను సామాజిక తనిఖీల్లో పరిశీలుస్తున్నట్లు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి మౌళిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

మోతె,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:
గ్రామాల అభివృద్ధితోపాటు మౌళిక సదుపాయాల కల్పనే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని విబలాపురం,గోల్ తండా గ్రామాలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నిధులనుండి మంజూరు చేసిన సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.






# మేడారం జాతరలో తీవ్ర విషాదం ఇద్దరు మృతి

వరంగల్, ప్రభాతవార్త :
మేడారం జాతరలో గురువారం అపశృతి చోటు చేసుకుంది. ఇద్దరు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూరుకు చెందిన సీహెచ్. కొమురయ్య(68) జాతరలో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గుండెపోటు రావడంతో హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతిచెందారని డాక్టర్లు నిర్ధారించారు. అలాగే జంపన్న వాగులో స్నానం చేస్తూ మరొక వ్యక్తి గల్లంతయ్యారు. కామారెడ్డి జిల్లాకు చెందిన సాయిలు(35) అనే వ్యక్తి వాగులో స్నానం చేస్తూ గల్లంతై మృతిచెందినట్లు తెలిసింది. ఒకే రోజు ఇద్దరు భక్తులు మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి.

# డా.పగడాల కాళీప్రసాద్‌రావు జన్మదిన వేడుకలు



ప్రభాతవార్త-బాలసముద్రం:
బిజెపి పార్టీ పరకాల నియోజకవర్గం నుండి ఇటీవల పోటీ చేసి అభ్యర్థి డా.పగడాల కాళీప్రసాద్‌రావు జన్మదినోత్సవ వేడుకలను వరంగల్ బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పరకాల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో జరగిన ఈ కార్యక్రమంలో శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్, జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ ములుక ప్రసాద్, జిల్లా కోశాధికారి పగడాల రాజ్‌కుమార్, జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతికుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షులు బెజ్జంకి శేషాద్రి, యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి, 16వ డివిజన్ అధ్యక్షులు గోదాసి అశ్వినికుమార్, 15వ డివిజన్ అధ్యక్షులు బిల్ల రమేష్, గీసుగొండ అధ్యక్షులు జాన్‌విక్రమ్, సంగెం అధ్యక్షులు బుట్టి కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి కొంగర రవి, ఉపాధ్యక్షులు ఎడాకుల రాజిరెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు ల్యాద రాజేష్, ఓబీసీ మోర్చా కార్యదర్శి దొంగల కుమార్, కూతురు రాజు, ఆకుల వెంకన్న, యాదగిరిరావు, కంబాల శ్రీనివాస్, గటిక నాగరాజు, కత్తి హేమలత, నరహరి సమ్మిరెడ్డి, నర్సింగరావు పాల్గొన్నారు.

# మార్నేని రావడాన్ని వ్యతిరేకిస్తున్నాం

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్

ఐనవోలు,ఫిబ్రవరి22,ప్రభాతవార్త
డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి రావడాన్ని వ్యతిరేకిస్తున్నామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్ అన్నారు.గురువారం మండల కేంద్రానికి సమీపంలో గల శ్రీమల్లికార్జునస్వామి ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజానీకం బిఆర్ఎస్ పార్టీ పాలనపై,నాయకుల తీరుపై విసుగు చెంది వాళ్లని కాదని కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టినప్పటికీ కొంతమంది నాయకులు మళ్లీ బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి రావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.రవీందర్‌రావు కాంగ్రెస్ పార్టీలో చేరితే పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలు ఇబ్బంది పడతారన్నారు.ఈ సమావేశంలో మండల నాయకులు మేటి చిరంజీవి,బొల్లిపెల్లి మధుగౌడ్,కొత్తూరి సునిల్ ,శంకర్‌రెడ్డి,మోహన్‌గౌడ్, రహీమ్‌పాషా,వాకిటి సంపత్‌రెడ్డి,బీరం దేవేందర్‌రెడ్డి,వాకిటి చందర్‌రెడ్డి,వెంకటేశ్వర్‌రావు,బరిగెల భాస్కర్,గడ్డం సాయి,బుర్ర సతీష్,రాజారాం,బరిగెల స్వామి,సంపత్,బరిగెల రాజు,అనుముల రవి,బొల్లెపెల్లి రఘువర్మ,గడ్డం మురళీ,గిరుక రాజు,కొత్తూరి ప్రతాప్ తదితరులు ఉన్నారు.

# యువరైతును కాల్చి చంపిన కేంద్ర ప్రభుత్వం..!

-ఉత్తర తెలంగాణ మాల

మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్

కాటారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



రైతులు పండించిన పంటలకు, గిట్టుబాటు ధర కల్పిస్తూ, గిట్టుబాటు ధరలకు చట్టబద్ధత కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సూచనలు అమలు చేయాలని, లఖీంపూర్ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులపై పైశాచిక దాడులు చేస్తూ పంజాబ్, హర్యానా పోలీసులు కాల్పులు జరిపి, 24ఏండ్ల యువరైతును పొట్టన పెట్టుకున్న బిజేపి ప్రభుత్వం, ఫాసిస్ట్ విధానాన్ని ఉత్తర తెలంగాణ మాల మహానాడు తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ గురువారం తెలిపారు. రైతు ప్రభుత్వం అని చెప్పి రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజేపి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి పది సంవత్సరములు దాటినా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, హర్యాఆనా, పంజాబ్ రాష్ట్రాల రైతులు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా చర్యలు తీసకునేది పోయి రైతులపై విచక్షణ రహితంగా దాడులు చేసి, రైతుల ఉద్యమాన్ని అణచి వేసేందుకు కుట్రపన్ని రోడ్లపై మేకులు దిగ్గొట్టి హర్యానా పంజాబ్ బార్డర్‌లో రైతులపై బాష్పవాయువును ప్రయోగించి శత్రువులను తరిమి కొట్టినట్టు, తరిమి కొట్టడం అమానుషంగా భావిస్తుంద న్నారు. అదేవిధంగా హర్యానా, పంజాబ్ బార్డర్‌లలో హర్యానా పోలీసులు కాల్పులు జరిపి 24సంవత్సరాల యువరైతు శుభకరణ్‌ను పొట్టన పెట్టుకునకన ఘనత బిజేపి మతత్వ ఫాసిస్ట్ దాడులకు నిదర్శనమన్నారు. రైతులు ఆరు నెలలకు సరిపోయే తిండి సామాగ్రిని తెచ్చుకున్న రైతులను రకిలీ రైతులుగా, గుండాలుగా పరిగణించడం బిజేపి ప్రభుత్వ మతోన్మాద పాలనకు అద్దంపడుతుందన్నాఉ. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తే ధనిక రైతులు అవుతారని ఎల్లప్పుడు రైతులు పేదావారుగానే బతకాలని ఆర్ఎస్ఎస్ భావిస్తుందన్నారు. దాని అడుగుజాడలో నడుతస్తున్న బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ అండతో రైతులపై విచక్షణ రహితంగా దాడులు చేసి ఆర్ఎస్ఎస్ మెప్పు పొందడానికి మాత్రమే పని చేస్తోందన్నారు. స్వామినాథన్ కమీషన్ సూచనలు అమలు చేసి, వాటికి చటబద్ధత కల్పించాలని, పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించిన రైతు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి వారి కుటుంఆబన్ని ఆదుకోవాలని ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ మాల మహానాడు నాయకులు బోడ బాపు, వావిళ్ల రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


కాటారం వార్త

## నిలువెత్తు 'విశ్వాసం'..

-పెంపుడు కుక్కకు ఎత్తు బంగారం

-మొక్కు తీర్చుకున్న దంపతులు

చిట్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన నేపాలి శోభ-వేణుసింగ్ దంపతులు తమ పెంపుడు కుక్క బన్నీకి సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా నిలువెత్తు బంగారాన్ని ఇచ్చి తమ విశ్వాసాన్ని చాటుకున్నారు. గతంలో పెంపుడు కుక్క బన్నీ అనారోగ్యం భారిన పడిందని కోలుకుంటే నిలువెత్తు బంగారం సమర్పిస్తామని మొక్కుకున్నట్లు చెప్పారు. ఈమేరకు గురువారం స్థానిక గణేష్ కిరాణం వద్ద ఒప్పుకున్న ప్రకారం బన్నీకి నిలువెత్తు బంగారాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. అయితే బన్నీ 30కిలోలు ఉన్నట్లు దంపతులు పేర్కొన్నారు. శోభ-వేణుసింగ్ దంపతులు తమ పెంపుడు కుక్క బన్నీకి నిలువెత్తు బంగారం సమర్పించి తమ విశ్వాసాన్ని చాటు కున్నారు. విశ్వాసం లేని మనిషికున్న విలువ అన్నా పెంపుడు కుక్క మేలని చాటారు. కుటుంబ సభ్యులు ఉమాదేవి, అనూష, పిల్లలు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ భూసేకరణ ప్రక్రియపై అభ్యంతరాల స్వీకరణ

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

భూపాలపల్లి మండల పరిధిలోని గడ్డిగానిపల్లి గ్రామంలో సింగరేణి సంస్థ భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైనందున ముసాయిదా ఆర్అండ్ఆర్ అవార్డుకు సంబంధించిన ముసాయిదా జాబితా వివరాలు మున్సిపాలిటీ, ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయాలతో పాటు స్థానిక గడ్డిగానిపల్లి పాఠశాలలో ప్రజల పరిశీలనార్థం ప్రదర్శించడం జరిగిందని, ఆర్అండ్ఆర్ పరిపాలన అధికారి, అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. అట్టి జాబితాను పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు కానీ పేరులలో ఏదేని సవరణలు కానీ ఉన్నట్లయితే ఆధారాలతో సహ ఆర్అండ్ఆర్ పరిపాలనా ధికారి అదనపు కలెక్టర్‌కు నేటి నుండి 15రోజుల లోపు దరఖాస్తులు అందజేయాలని ఆయన సూచించారు. నిర్ణీత గడువు దాటిన తదుపరి వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోమని ప్రకటనలో తెలిపారు.

## నేడు గోదావరి హారతి

కాళేశ్వరం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయ ఆధ్వర్యంలో మాఘ పౌర్ణమి సందర్భంగా 5గంటలకు ఆలయం నుండి మేళా తాళాలతో వెళ్లి గోదావరి నది వద్ద గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహించబడుతుందని, కార్యక్రమానికి గ్రామస్తులు, అధికారులు హాజరుకావాలని ఆలయ ఈఓ ఎస్.మహేష్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు.

## వరంగల్ ఉమ్మడి జిల్లాలోని రాష్ట్ర కమిటీ సభ్యుల సమావేశం

ప్రభాతవార్త-బాలసముద్రం:

వరంగల్ ఉమ్మడి జిల్లాలోని రాష్ట్ర కమిటీ సభ్యుల సమావేశం గురువారం హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎస్‌రెడ్డి హంసారెడ్డి అధ్యక్షతన వరంగల్‌లో జరిగింది. మార్చి 5న కమ్యూనిస్టు కోఆర్డీనేటర్ కమిటీ(సిసిసి) పిలుపు మేరకు కేంద్రంలోని బిజెపి మతోన్మాద విధానాలను నిరసిస్తూ కమ్యూనిస్టుల ఐక్యత కోరుతూ వరంగల్ జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన చేపట్టాలని అందుకు తగిన విధమైన కోటాలు తీసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గొనె కుమారస్వామి, వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు నర్ర ప్రతాప్, కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే దొంగల బీభత్సం


-తాళం పగులగొట్టి చొరబడిన దొంగలు

- బంగారం, వెండి వస్తువులతోపాటు నగదో చోరీ

కల్టెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :



వరంగల్ నగరంలో ఓ ఇంట్లో పట్టపగలే దొంగలుపడిన ఘటన నగరంలో కలకలం రేపింది. పట్టపగలు మధ్యాహ్నం వేళ ఎవరూ లేని సమయంలో ఇంటికి తాళాం వేసి ఉన్నా ఇంట్లో తాళం పగులగొట్టి ఇంట్లో చొరబడ్డారు. వివరాలకై... వరంగల్ కొత్తవాడలోని బ్యాంక్ కాలనీకి చెందిన సాంబారి రాజశేఖర్ రెండురోజుల క్రితం విశ్రాంతికోసం సింగపూర్ వెళ్లారు. అదే ఇంట్లో అద్దెకు ఉంటున్న గంగుల సంతోష్‌కూడా తన కుటుంబంతో కలిసి మేడారం జాతరకు వెళ్లడం జరిగింది. వారు ఇంట్లో లేని సమయంలో మిట్టమధ్యాహ్నం అదే అదనుగా చేసుకుని దొంగలు తాళాలను పగులగొట్టి ఇంట్లో చొరబడి రెండుతులాల బంగారు ఆభరణాలు, 1.25కిలోల వెండి వస్తువులతోపాటు నగదును అపహరించారు. మొత్తం నగదు, బంగారం విలువ రూ.2,17000చోరీ జరిగిందని మట్టెవాడ సీఐ టి.గోపి తెలిపారు. సామాన్యు అన్ని చిందరవందరగా పడేశారని, శబ్దం రావడంతో చుట్టుపక్కల ప్రజలు గమనించి కేకలు వేయడంతో దొంగలు అక్కడినుంచి పారిపోయారని తెలిపారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మట్టెవాడ సీఐ గోపి మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా సరే వారు వెళ్లేటప్పుడు వారి విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలు ఏమైనా ఉంటే సంబంధిత బ్యాంకు లాకర్లో భద్రపరుచుకోవాలని తెలిపారు. అదేవిధంగా కాలనీలో గానీ ఇంటి పరిసరాలలో సీసీకెమెరాలు ఏర్పర్చుకోవాలని సూచించారు.



## తెల్లబెల్లం దగదగ

-జాతర సందర్భంగా లక్షల్లో వ్యాపారం

-కిలో అత్యల్పంగా రూ.50,అత్యధికంగా రూ.70

-కిరాణా షాపుల్లో కొనుగోళ్ల సందడి

ప్రభాతవార్త-పరకాల:



రెండేళ్లకోసారి వచ్చే సమ్మక్క-సారలమ్మ మేడారం జాతరలో భక్తులు నైవేద్యంగా సమర్పించే తెల్లబెల్లం(బంగారం) పరకాల డివిజన్ వ్యాప్తంగా ప్రతి కిరాణ దుకాణాల్లో అగ్రభాగాన నిలుస్తోంది. రెండేళ్లకోసారి మేడారం జాతరను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. వనదేవతలైన సమ్మక్క-సారలమ్మకు బంగారంగా సమర్పించే తెల్లబెల్లాన్ని భక్తులు ఎవరికి వారే మొక్కుకున్న రీతిలో పిల్లల నుంచి పెద్దల వరకు తమ బరువుల మేరకు నిలువెత్తు సమర్పించుకుంటూరు. అందుకే ఏడాది పొడవునా ఎక్కువగా మార్కెట్‌లో కనిపించని తెల్లబెల్లం సరిగ్గా మేడారం జాతరను పురస్కరించుకొని డివిజన్ వ్యాప్తంగా ప్రతి కిరాణం దుకాణాలోనూ దగదగా మెరిసిపోతుంది.

**పండుగల్లో బంగారం:**

ఏడాది మొత్తంలో ఉగాది, దీపావళి, సంక్రాంతి పండుగల సమయంలో ఎక్కువగా వినియోగించే తెల్లబెల్లం మొత్తం ఒక ఎత్తు కాగా, మేడారం జాతరకు ఉపయోగించే బెల్లం మరొక ఎత్తుగా వ్యాపారులు చెప్పుకుంటూరు. ఈ జాతర సమయంలో కేవలం వారం రోజుల్లోకి డివిజన్ వ్యాప్తంగ జరిగే తెల్లబెల్లం వ్యాపారం లక్షల్లో ఉంటుంది. ప్రస్తుతం జాతర సందర్భంగా మార్కెట్లో లభిస్తున్న బెల్లం ధర కిలో అత్యల్పంగా రూ.50 కాగా, అత్యధికంగా రూ.70 వరకు లభిస్తుంది. తెల్లబంగారాన్ని మహారాష్ట్ర అనకాపల్లి నుంచి దిగుమతి చేసుకున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు.

# కళాశాలల అభివృద్ధికి సమిష్టిగా కృషిచేయాలి

**- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :*



జిల్లాలోని కళాశాలల అభివృద్ధికై అందరూ కూడా జిల్లాను ఉన్నతస్థానం తీసుకవచ్చేందుకు తమవంతుగా సమిష్టిగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని డిగ్రీ కళాశాలల డిస్ట్రిక్ట్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ అండ్ రివ్యూకమిటీ (డీసీఈడీఆర్‌సీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం జిల్లా ఐడీ కళాశాల అయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేట ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ కన్వీనర్‌గా ఉన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు సాధించిన ప్రగతి, విజయాలపై సమీక్షించారు. జిల్లాలోని కళాశాలల మౌలిక వసతులు, ఇతర అవసరాలు, విద్యార్థినుల ఎదుగుదల, క్రమశిక్షణతోపాటు వారికి కావాల్సిన సదుపాయాలు ఇతరత్రా సమస్యలపై రాబోయే విద్య సంవత్సరంలో విద్యార్థిని విద్యార్థుల ప్రజ్ఞాపాటవాలు ఎలా ఉండాలనే దానిపై చర్చించడం జరిగింది. ఈసందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ కళాశాలలో విద్యార్థుల డ్రాప్ ఔట్స్ శాతాన్ని తగ్గించి అందరు విద్యార్థులు డిగ్రీ పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందే విధంగా ప్రతీ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళాలు నిరంతరంగా నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా కళాశాలలకు కావాల్సిన అన్నివసతులు ఏర్పాటు చేయడానికి తగిన సహాయ సహకారాలు ప్రభుత్వం తరుపున అందిస్తామని అన్నారు. ఈ కమిటీలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, ఇఇఆర్ అండ్ బీడీడీ సోషల్ వెల్ఫేర్ మైనార్టీ వెల్ఫేర్ జిల్లా ఉపాధి కల్పనశాఖ, జీయం, ఇండస్ట్రీయల్, రీజినల్ మేనేజర్ టీఎస్ ఆర్‌టీసీ, లీడ్‌బ్యాంక్ మేనేజర్, ఎన్జీఓఎస్ వరంగల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, స్పోర్ట్స్ అధికారి తదితర శాఖల అధికారులతో ఈ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వివిధ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ జి.శ్రీనివాస్, డాక్టర్ జి.పోషయ్య, డాక్టర్ ఎ.ధర్మరెడ్డి, డీఆర్‌డీవో కౌసల్యదేవి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, డిఆర్‌సీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనాథ్, డాక్టర్ బి.విష్ణుకుమార్, యం.నరేందర్, పి.త్యాగయ్య, డాక్టర్ శివనాగశ్రీను, డాక్టర్ యం.సోమయ్య, యండి.షహీన్‌సుల్తానా, వీరన్న, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




## నేడు కేయూకు సెలవు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :*

ఈనెల 23(శుక్రవారం) సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకుని కేయూ పరిధిలోని విశ్వవిద్యాలయ కళాశాలలు, కార్యాలయాలకు సెలవును ప్రకటిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి సర్క్యులర్ విడుదల చేశారు. దీని నేపథ్యంలో మార్చినెల 9వ తేదీని (రెండవ శనివారం) పనిదినంగా ప్రకటించారు. ఏమైనా ముందుగా వాటిలో ప్రకటించిన పరీక్షలు ఉంటే ఎటువంటి మార్పులు లేకుండా జరుగుతాయని అందులో పేర్కొన్నారు.

## నేషనల్ హైవే అభివృద్ధి పనులపై వీడియో కాన్ఫరెన్స్

**- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య**

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :*



నేషనల్ హైవే రహదారులు, అభివృద్ధి పనులపై ల్యాండ్ అక్విజేషన్ పైన ఢిల్లీ అధికారులు ఆయా జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్‌లో రివ్యూ నిర్వహించగా వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో నేషనల్ హైవే అభివృద్ధి పనులు (ఎన్‌హెచ్ 163) వరంగల్ నుంచి ఖమ్మం, అలాగే కాజిపేట నుంచి విజయవాడ మధ్యన థర్డ్‌లైన్ నిర్మాణానికి భూసేకరణ పనులపైన రివ్యూ జరిగిందని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులు మార్చి 10లోపు పూర్తి చేస్తామని, అవార్డింగ్ పాస్ అయిన వారికి పెండింగ్ లేకుండా చూస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ అక్విజేషన్ తహసీల్దార్ చంద్రశేఖర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అవినీతి నిర్మూలనకు చర్యలు చేపట్టాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో పైస్థాయిలో ఉన్న ప్రభుత్వ అధికారులు చేస్తున్న అవినీతిని నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఆర్ట్స్ కళాశాలలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ ఇటీవల హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జ్యోతి లాంటి వారి అవినీతిని చూస్తుంటే ప్రభుత్వం అవినీతి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్ర మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్‌కుమార్ ఐఏఎస్ అధికారులైన అరవింద్‌కుమార్ రజిత్‌కుమార్ లాంటి వారిపై వస్తున్న అవినీతి ఆరోపణలు ఎంఆర్వో స్థాయి అధికారులు పాల్పడుతున్న అవినీతి కోట్ల రూపాయల అవినీతి సొమ్ముతో వారు పట్టుబడుతున్న వైనం పోలీస్‌స్టేషన్‌లలో జరుగుతున్న అవినీతిని అరికట్టకపోతే రాష్ట్రానికి, ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ అధికారులు అవినీతికి గేట్లు ఎత్తినట్లుగానే కనబడుతుంది కాబట్టి అవినీతికి పాల్పడుతున్న ప్రతీ అధికారిని కఠినంగా శిక్షించడానికి ప్రత్యేకమైన చర్యలు చట్టాలు తీసుకరావాలని అభిప్రాయపడ్డారు. వీరు అవినీతికి పాల్పడుతున్న సొమ్ముతో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించ వచ్చున్నారు. రమేష్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నాడు ఎడ్ల బండ్లు.... నేడు గాలి మోటర్లు

*పరకాల- ప్రభాతవార్త:*



ఎడ్లబండ్లపై ప్రయాణం... దారిపొడుగునా ఏవేవో అవాంతరాలు... కనీసం వారం రోజులు అష్టకష్టాలతో ప్రయాణం చేసి అమ్మవారిని దర్శించుకోవటం.. ఇది ఇరవై ఏళ్ల క్రిందటి మాట. ఆ తరువాత ఆధునిక రవాణా సదుపాయాలు అందుబాటులోకి రావటంతో మేడారం జాతరకు వెళ్లే ప్రయాణికులు కష్టాలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. గిరిజన సాంప్రదాయ జాతర మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లాలంటే భక్తులకు అప్పట్లో ఎడ్లబండ్లే దిక్కు పిల్లాపాపలతో ఎడ్ల బండ్లపై రోజుల తరడబడి ప్రయాణం చేసి అలసటతో మేడారం చేరుకునే భక్తులు అమ్మవార్ల దర్శనంతో రోజుల తరబడి పడిన బాదను మరిచిపోయేవారు. మేడారం లోనే జాతర నాలుగు రోజులు బస చేసి వంటావార్పులు చేసుకునేవారు.



## విశ్వబ్రాహ్మణ దేవాలయ వార్షికోత్సవం వేడుకలు

*హసన్ పర్తి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :*



గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్‌పర్తిలో ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ 20వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ డివిజన్ అధ్యక్షుడు పొన్నూరు రాజకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆరూరి రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అరంతరం ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తు కాలజ్ఞానాన్ని ముందుగా చెపిన ఎకైక వ్యక్తిగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నిలుస్తాడని అన్నారు. ఆయన చెప్పిన విషయాలు తూచా తప్పకుండా జరగడం మనం చూస్తూనే ఉన్నామని తెలిపారు. ప్రతి వ్యక్తి దైవభక్తిని కలిగి ఉండడం వలన ప్రశాంతత లభిస్తుందని, తద్వారా కోపతాపాలకు లోను కాకుండా ఉండగలమని గుర్తు చశ్రారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, స్థానిక ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పృధ్వీరాజ్, హరి శంకర్, దాసరి రాజు, కుంభాకర్ సాయి, విశ్వకర్మ నాయకులు రవీంద్ర చారి, వెంకటేశ్వర్లు, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## కమీషనర్‌ను కలిసిన వయోవృద్దుల సంఘం

*పరకాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*

పరకాల పురపాలక సంఘం కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా వయోవృద్దుల సంఘం నాయకులు కలిశారు. గురువారం ఆ నాయకులు కమీషనర్‌కు సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఆనయకులు పరకాల చారిత్రక పర్యాటక స్థలమైన అమరధామంలో ఉన్న సమస్యలను విన్నవించి వినతిపత్రం సమర్పించారు. పరకాల పట్టణానికి తలమానికంగా నిలిచిన అమరధామం ఒక చారిత్రిక చిహ్నం అట్టి ప్రదేశం నిరాధారణకు గురైందని విగ్రహాలు రంగులు వెలిసోయి, బీటలు వాడుతున్నాయని పునాధి గోడలు పగుళ్ల చూపుతున్నాయని మున్సిపల్ కమీషనర్‌కు సీనియర్ సిటిజన్స్ సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. అమరధామం ఆవరణంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్లాని ఓపెన్ జిమ్‌లో పాడైన పరికరాలను మరమ్మత్తు చేయించాలని కోరారు. పరకాల మున్సిపాలిటీ నుండి నిధులు కేటాయించి అమరధామం మరమ్మత్తులు చేపట్టి ఏకైక చారిత్రిక చిహ్నాన్ని భద్రపరుచుకోవాలని కోరారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ సొసైటి పరకాల గౌరవాధ్యక్షుడు బూసి ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షులు రేపాల నరసింహరాములు, ప్రధాన కార్యదర్శి కోడెపాక సమ్మయ్య, కోశాధికారి ఎడ్ల సుధాకర్, సహాయ కార్యదర్శి బాణాల మొగిలయ్య, ఉపాధ్యక్షులు పోరాండ్ల కైలసం, కార్యవర్గ సభ్యులు రేగూరి రాఘవరెడ్డి, ముదురుకోళ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :*



బల్దియా పరిధి 44డివిజన్ అమ్మవారి పేటలో కొనసాగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర జరుగుతున్న నేపథ్యంలో ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణ హితం కోరుతూ బల్దియా అధికారులు భక్తులకు అవగాహన కల్పిస్తున్నట్లు జాతర శానిటేషన్ ప్రత్యేక అధికారి జి.మాధవరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో నిత్యం శానిటేషన్ కార్యక్రమాలను పర్యవేక్షించడం తోపాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణ హితంనకు దోహదపడవచ్చునని, ప్లాస్టిక్‌ను విడనాడడం ద్వారా క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా రక్షణ పొందవచ్చునని భక్తులకు అవగాహన కలిగిస్తున్నామని, జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తల్లులు కొలువైన ప్రాంతంలో డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సానిటరీ సూపర్‌వైజరన భాస్కర్, ఇన్‌స్పెక్టర్ యాదయ్య, సిబ్బంది మల్లయ్య, కుమారస్వామి, షకీల్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అక్రమ దాడులు ప్రజాస్వామ్య వ్యతిరేకం

*పర్వతగిరి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*

కనీస మద్దతు ధర చట్టం కోసం ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసుల దాడిలో శుభకిరణ్‌సింగ్ అనే రైతు మరణించడం పట్ల రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేస్తూ రైతులపై పోలీసుల దాడిని ప్రజాస్వామ్య వాదులు మేదావులు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించడవలసిందిగా విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించలేని కేంద్రం ప్రభుత్వం దాడి చేసి రైతులను చంపడం దుర్మార్గమైన చర్యగా భావించవలసి వస్తుందని అన్నారు. కాల్పుల్లో క్షతగాత్రులైన రైతు కుటుంబాలకు రూ.20లక్షల ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుబారా సురేందర్, బి.భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలతో బెంబేలు

## ఒక్క రోజే 3ఇళ్ళల్లో చోరీ

## 3లక్షల వరకు ఉంటుందన్న బాదితులు

## నిందితులను ఆచూకీ కోసం క్లూస్‌టీం

<u>మంగపేట ఫిబ్రవరి22, ప్రభాతవార్త</u>





మంగపేట మండలంలోని కమలాపురం గ్రామంలో దొంగలు ఇంట్లో ఎవరూ లేని సమయంలో వరుస దొంగతనాలకు పాల్పడటంతో గ్రామస్తులు బెంబేలెత్తుతున్నారు. బుధవారం అర్థ రాత్రి మేడారం జాతరకు పోయిన ఇళ్ళపై రక్కీ నిర్వహించి దొంగతనం చేశారు. అదే క్రమంలో అంబేద్కర్ సెంటర్ సమీపంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న ఇంటిలో పట్ట పగలే దొంగలు తాళాలు పగుల గొట్టి బంగారం, వెండి, నగదును అపహరించారంటే పక్కాగా తెలిసిన వ్యక్తులు అనే అని గ్రామస్తులు పేర్కొంటున్నారు.మేడారం జాతరకు వెళ్ళి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుందామని వెళ్ళి భక్తులకు ఇంటిలో దొంగలు పడ్డారని తెలిసి లబోదిబోమంటూ పరుగు పెట్టి ఇంటికి చేరుకున్నారు, ఇంటికి వచ్చి చూసే సరికి ఇంటి తలుపులు, బీరువాలు పగులగొట్టి ఇంట్లో ఉన్న బంగారం, వెండి నగదును దొంగలు ఎత్తుకెళ్ళారని బాదితులు పేర్కొన్నారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి. కమలాపురం గ్రామానికి చెందిన అక్కపెల్లి నరేష్ తన కుటుంబ సభ్యులతో పెళ్ళికి వెళ్ళడాన్ని గమనించిన దొంగలు ఇంటి తలుపులు పగులగొట్టి బీరువాను పగులగొట్టి బీరువాలో ఉన్న రూపాయలు 15వేల నగదు, పాత వెండి సామాగ్రి ఎత్తు కెళ్ళారని నరేష్ తెలుపగా, మరో ఇద్దరు తాళ్ళపల్లి హరిబాబు, బొనగాని యాదగిరి బాదితులు మంగళవారం రాత్రి ఎడ్ల బండ్లు కట్టుకుని కుటుంబ సమేతంగా మేడారం జాతరకు వెళ్ళారు. దీనిని గమనించిన దొంగలు ఎవరూ లేని సయంలో అర్ధ రాత్రి హరిబాబు ఇంటిలోకి ప్రవేశించి తలుపులు, బీరువా పగులగొట్టి దానిలో ఉన్న రూపాయలు 50వేలు, 3జతల చెవి దుద్దులు ఎత్తు కెళ్ళారని బాదితుడు పేర్కొన్నారు. ప్రక్కనే బొనగాని యాదగిరి ఇంటిలో తలుపులకు ఉన్న తాళాలు పగులగొట్టి బీరువాలో ఉన్న కొంత నగదు, బంగారం ఎత్తుకెళ్ళారని వారి కుటుంబ సభ్యులు తెలిపినట్లు సమాచారం. ఈవిషయం తెలుసుకున్న బాదితులు జాతర నుండి కమలాపురం చేరుకున్నారు. ములుగు నుండి క్లూస్‌టీం అధికారులు దొంగతనం జరిగిన ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించారు. దొంగల వేలు మద్రలు సేకరించారు ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది,

# రామప్పను దర్శించుకుంటున్న మేడారం భక్తులు

## సకల ఏర్పాట్లు చేసిన దేవాదాయ శాఖ

## దర్శనం కోసం భక్తులకు క్యూ లైన్‌ల ఏర్పాటు

## 160 మంది పోలీసు లతో భారీ బందోబస్తు

## రామప్ప సరస్సు సందర్శనను నిలిపివేసిన పోలీసులు

## తహసీల్దార్ వీరభద్రం ఆధ్వర్యంలో రామప్ప పర్యవేక్షణ

<u>వెంకటాపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త</u>



: మేడారం జాతర నుండి తిరుగు ప్రయాణంలో భక్తులు రామప్ప చేరుకొని శ్రీ రామలింగేశ్వర స్వామిని గురువారం దర్శించుకున్నారు. మేడారంలో సారలమ్మ గద్దెను చేరిన నేపథ్యంలో కొంత మంది భక్తులు మొక్కులు చెల్లించుకొని తెల్లవారు జామున మేడారం నుండి భక్తులు తమ తమ వాహనాల్లో తిరుగు ప్రయాణమై రామప్ప కు చేరుకున్నారు. రామప్ప ఒగరు కాలువలో స్నానాలు ఆచరించి రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని కొబ్బరి కాయలు సమర్పించుకున్నారు. దేవాలయం ఈఓ బిల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేవాలయానికి వచ్చే భక్తులకు పూజారులు హరీష్ శర్మ, ఉమా శంకర్‌లు దేవుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రామప్ప దేవాలయం ముందు నుండి ప్రవేశం కోసం క్యూ లైన్‌లు ఏర్పాటు చేయగా, భక్తులు క్యూ లైన్‌లలో వచ్చి దేవుడిని దర్శించుకొని కొబ్బరి కాయలతో మొక్కలు సమర్పించుకుంటున్నారు.

వాహనాలకు పార్కింగ్ స్థలం ఏర్పాటు...

మేడారం నుండి వచ్చిన భక్తులు తమ వాహనాలను పార్కింగ్ చేసేందుకు రామప్ప దేవాలయం పరిసరాల్లో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశారు. దీనితో రామప్ప కు వాహనాలలో వచ్చిన భక్తులు తమ వాహనాలను పార్కింగ్ చేసి దర్శనం చేసుకొని సేదతీరారు.ఒగరు కాలువలో స్నానాలు...

మేడారం నుండి రామప్పకు చేరుకున్న భక్తులు గుడి సమీపంలోని రామప్ప చెరువు ప్రధాన కాలువ లో స్నానమాచరించి మేడారంలోని దుమ్ము ధూళిని శుభ్రం చేసుకుంటున్నారు. అయితే వృద్ధులు, మహిళలు, పిల్లలు రామప్ప కాలువలో స్నానాలు చేయడం ఇబ్బందిగా ఉందని, మేడారంలో మాదిరిగా స్నానాలు చేసి బట్టలు మార్చుకునేందుకు ఏర్పాట్లు చేయాల్సి ఉండేదని పలువురు తెలిపారు.

తహసీల్దార్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ...

వెంకటాపూర్ తహసీల్దార్ వీరభద్రం ఆధ్వర్యంలో రామప్ప పర్యవేక్షణ జరుగుతుంది. తహసీల్దార్‌తో పాటు, ఆర్ఐలు, వీఆర్ఏలు తదితర సిబ్బందితో పర్యవేక్షిస్తున్నారు.రామప్పలో వైద్య శిభిరం ఏర్పాటు...వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శ్రీకాంత్, హెల్త్ సూపర్‌వైజర్ సదానందంల ఆధ్వర్యంలో రామప్పలో వైద్య ఆరోగ్య శిభిరం ఏర్పాటు జరిగింది. మేడారం నుండి తిరుగు ప్రయాణంలో వచ్చే భక్తులకు చికిత్సలు అందజేస్తున్నారు.


క్యూ లైన్‌లలో వచ్చి దర్శనం చేసుకోవాలి...దేవాలయం ఈఓ బిల్ల శ్రీనివాస్‌రామప్ప కు వచ్చే భక్తులు క్యూ లైన్ లలో క్రమశిక్షణతో వెళ్లి దేవుడిని దర్శించుకోవాలని ఈఓ బిల్ల శ్రీనివాస్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని వసతులు కల్పించామని ఆయన పేర్కొన్నారు. అయితే ఈఓ ఆదేశం మేరకు ఎండోమెంట్ శాఖ సిబ్బంది, నిమ్మ అవినాశ్, మార్క సంతోష్ లు నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తున్నారు.

# ఫ్లెక్సీలు ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

## బిఎస్‌పి ములుగు ఇంచార్జీ భూక్య జంపయ్య నాయక్

<u>ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :</u>

బిఎస్‌పి ఫ్లెక్సీలు ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని బిఎస్‌పి ములుగు నియోజకవర్గ ఇంచార్జీ భూక్య జంపయ్య నాయక్ అన్నారు. మేడారం జాతర సందర్భంగా బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ వస్తున్నందున మహ్మద్ గౌస్ పల్లె నుండి పస్రా వరకు 40 ఫ్లెక్సీలు ఏర్పాటు చేయగా, దానిని జీర్ణించుకోలేని గుర్తు తెలియని వ్యక్తులు వాటిని చింపివేసి ధ్వంసం చేశారని ఆవేదన చెందారు. ఈ సమాజంలో ఫెక్సీలు పెట్టుకోలేని దుస్థితి నెలకొందని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు.




# ములుగు వార్త



# రామప్పలో పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు

## కరంటు వృథా అవుతున్న పట్టించుకోని పంచాయతీ అధికారి

<u>వెంకటాపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :</u>



ప్రపంచ ప్రఖ్యాతిగాంచి, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప పాలంపేట గ్రామంలో పట్ట పగలు వీధి దీపాలు వెలుగుతున్నాయి. వీటిని నియంత్రించాల్సి న గ్రామపం చ అధికారులు పట్టించుకోక పోవడ ంతో ప్రజలు వారి వైఖరిని నిరస స్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కరంటు విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకుంటుండగా, పాలంపేటలో మాత్రం పంచాయతీ అధికారులు పట్టపగలు వీధి లైట్లు వెలుగుతున్నప్పటికీ తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తుండటం పలు విమర్శలకు తావిస్తుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

# మేడారంలో పోటెత్తిన శివసత్తులు

<u>ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :</u>



ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన కుంభమేళగా పేరుగాంచిన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరంలో శివసత్తులు పెద్ద ఎత్తున అమ్మవార్లను దర్శించుకునేందుకు మేడారం జాతరకు వస్తున్నారు. జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి శివసత్తులు ప్రత్యేక పూజలు చేస్తూ వారి మొక్కలను చెల్లించుకుంటున్నారు.

# తల్లుల దర్శనానికి 3 గంటలు

<u>ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :</u>



ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో తల్లుల దర్శనానికి మూడు గంటలకు పైగా సమయం పడుతుంది. మండుటెండను సైతం లెక్కచేయక భక్తులు క్యూ లైన్‌లో బారులు తీరారు. ఉదయం నుండి లైన్‌లలో భక్తులు కిటకిటలాడారు. కాగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

# కందాల రంగన్న ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలి : సిపిఎం

*చౌటుప్పల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా స్వర్గీయ కందాల రంగారెడ్డి తన ప్రాణాలను సైతం అర్పించారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి అన్నారు. స్వర్గీయ కందాల రంగారెడ్డి 39వ వర్ధంతి వేడుకలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రంగారెడ్డి స్మారక భవన్‌లో, పంతంగి, రెడ్డిబావి గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి విగ్రహానికి, స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి ఎర్రజెండా నీడలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రంగారెడ్డి చేసిన సేవలను కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం, గీత కార్మికుల సంక్షేమానికి నిరంతరం పాటుపడిన ఘనత రంగన్నకే దక్కిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, కందాల రవీందర్‌రెడ్డి, బండారు నరిసంహా, చీరిక సంజీవ రెడ్డి, రాగీరు కిష్టయ్య, బొజ్జ బాలయ్య, తడక మోహన్, గోశిక స్వామి, పల్లె మధుకృష్ణ, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, ఎండి.పాషా, కొండె



శ్రీశైలం, బోయ యాదయ్య, ఉష్కాగుల శ్రీను, బీమిడి ప్రభార్‌రెడ్డి, చీరిక అలివేలు, సుక్క ముత్తమ్మ, రత్నం శ్రీకాంత్, ఎస్‌కె.మదార్, జక్కిడి అంజి రెడ్డి, పాటి యాదిరెడ్డి, దేప రాజు, జక్కడి గోపాల్‌రెడ్డి, బత్తుల రమేష్ తదితరులున్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

*చౌటుప్పల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన వారికి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబాకర్ పథకాల కింద మంజూరు అయిన చెక్కులను శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత వ్ం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తూ మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకరానుందన్నారు. ఇప్పటికే ఉచిత బస్సు సౌకర్యం, వైద్య సహాయంను రూ.10 లక్షలకు పెంపు, మరో రెండు గ్యారంటీలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. మునుగోడు అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిక్రిష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొరగోని లింగస్వామి, బండమీది మల్లేశం, కొయ్యడ సైదులుగౌడ్, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, ఉబ్బు వరమ్మ వెంటకయ్య, బొడిగె అరుణ బాలక్రిష్ణ, దండ హిమబిందు అరుణ్‌కుమార్, బత్తుల ఆంజనేయులు, రామాలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, చెవ్వగోని వెంకటేశం తదితరులున్నారు.

# మరోసారి మోడీ గెలుపుతోనే దేశం అభివృద్ధి : కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

ప్రపంచ దేశాలకు ధీటుగా భారత్ మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి మోడీ పాలన రావాలని బిజెపి కామారెడ్డి ఎమ్మెల్యే కాటెపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. మరోసారి మోడీ ప్రభుత్వం రావాలని ఆకాంక్షిస్తూ చేపట్టిన విజయ సంకల్ప యాత్ర శుక్రవారం రాత్రి చౌటుప్పల్‌కు చేరుకుంది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా మోడీ పాలనలో దేశం ప్రపంచ దేశాలకు ధీటుగా అభివృద్ధి చెందిందన్నారు. మరింత అభివృద్ధి చెందాలంటే మూడో సారి మోడీ రావాలన్నారు. తెలంగాణలో కుటుంబ పాలన అంతమైందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థుల గెలుపుతో తెలంగాణ సైతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి



సీనియర్ నాయకులు గంగిడి మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, కాసం వెంకటేశ్వర్లు, ప్రేమేందర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి, రామనగోని శంకర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి తదితరులున్నారు.

# ఘనంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం

*గరిడేపల్లి, పిబ్రవరి 22 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన గరిడేపల్లిలో గురువారం స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వేకువఝామునుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏట పిబ్రవరి నెలలో స్వామివారి కళ్యాణాన్ని నిర్వహిస్తారు. మాజి జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండుగగా జరిగింది. కళ్యాణం సందర్భంగా ఎదుర్కోళ్లు నిర్వహించారు. శ్రీదేవి,భూదేవి అమ్మవారి విగ్రహాలను, స్వామివారి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ఎదుర్కోళ్లు కార్యక్రమాన్ని నిర్వహించారు.కళ్యాణం అనంతరం దాత ఓరుగంటి సుజాతశ్రీనివాస్ దంపతులు భక్తులకు ప్రసాదాలు పంపిణి చేశారు. సాయంత్రం స్వామివారి విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. కార్యక్రమంలో ఎంపిపి పెండెం సుజాత, మాజి ఎంపిపి పయిడిమర్రి రంగనాథ్,ఎడ్ల అంజన్‌రెడ్డి, బండా సీతారాంరెడ్డి, కానుగు విజయ్, ఆలయ అర్చకులు వేదాంత మోహనకృష్ణ మాచార్యులు, కృష్ణఫణి చార్యులు, సుదర్శన శ్రీనివాసాచార్యులు, ఫణి,రాజన్ ఆచార్యులు భక్తులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల కరపత్రాలు అవిష్కరించిన ఎమ్మెల్సీ



*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 22:*

ఈనెల 25వ తేదీన నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల కరపత్రాలను అల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్వర్యంలో గురువారం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గం లోని బంజారా సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, మహిళా నాయకులు, విద్యార్థి నాయకులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు అంగోతు భగవాన్ నాయక్, సంఘం నియోజకవర్గ అధ్యఉలు ధనావత్ భాస్కర్‌నాయక్, ప్రచార కార్యదర్శి రమావత్ రవినాయక్, మునినాయక్, దేవునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి

*గరిడేపల్లి, పిబ్రవరి 22 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన గరిడేపల్లిలో వచ్చే నెలలో జరగనున్న పదవతరగతి పరీక్షలు నిర్వహించే కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందం ప్రసాద్, ఎంపిడివో వనజతో కలిసి గురువారం పరిశీలించారు. పరీక్షా కేంద్రాలకు అవసరమైన వసతులను కల్పించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గరిడేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు కస్తూర్బా పాఠశాలను పరీక్షలకోసం సిద్ధం చేయాలని కోరారు. పాఠశాల పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అనంతరం గరిడేపల్లిలోని నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి చత్రునాయక్, కస్తూర్బా పాఠశాల అధికారి శైలజ, ఏపివో సురేష్, పంచాయతీ అధికారి పోలె సురేష్,ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపురంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ నిర్మాణ పనులు ప్రారంభం

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. రూ.8 లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ పనులను ఎంపిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బచ్చనగోని గాలయ్య, గ్రామ కార్యదర్శి నరేష్, జిల్లా నాయకులు మందుగుల బాలక్రిష్ణ, ఏపూరి సతీష్, జక్కిడి చంద్రారెడ్డి, ఉప్పల లింగస్వామి, ఎండి.నయర్, ఎండి.అడ్డు, రత్తుపల్లి యాదయ్య, జక్కల యాదయ్య, చిలుకూరి శ్రీను, ఉప్పల రాజయ్య, కృష ్ణ, నాగరాజు, నీల లింగస్వామి, కడారి యశ్వంత్ తదితరులున్నారు.



# నాగార్జునసాగర్ జలాశయంలో నీటి కుక్కల విహారం

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: సాగర్ జలాశయాల్లో కలియదిరుగుతున్న నీటి కుక్కలు వీక్షకులకు కనువిందు చేస్తున్నాయి. గురువారం ఉదయం విఐపి శివాలయం పుష్కర ఘాట్ వద్ద దర్శనమిచ్చాయి. కనుమరుగైపోతున్న జాతుల్లో నీటికుక్కలు కూడా ఒకటి అటు భూమి మీద ఇటు నీటిలో ఉండగలిగే ఉభయ చరాల్లో నీటికుక్కలు కూడా ఒకటి. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో నీటికుక్కల ఉనికిని అటవీశాఖ అదికారులు గుర్తించారు. ఇటీవలే తాజాగా నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీటి కుక్కలు దర్శనమిచ్చాయి. చేపల్ని ఆహారంగా తీసుకొని నీటికుక్కలు జీవనం సాగిస్తుంటాయి. రెండేళ్ళ క్రితం ఒకసారి సాగర్ జలాల్లో నీటికుక్కలను గుర్తిం చారు. అయితే ఆ తరువాత కాలంలో అవి కనపించకుండా పోయాయి. తాజాగా సాగర్ జలాల్లో గతంలో కంటే ఎక్కువ సంఖ్యలోనే నీటి కుక్కలు జీవనం సాగిస్తున్నట్లు గుర్తించారు. దీంతో వీటి సంతతి పెరుగుతున్నట్లు స్పష్టమౌతుంది. అంతరించి పోతున్న అరుదైన జాతికావటంతో













# జనజాతర మేడారం

## వనం నుండి జనంలోకి

**-గద్దెలపై కొలువైన వీరవనితలు**
**-దర్శనానికి పోటెత్తుతున్న భక్తజనం**
**-జనం జనం ప్రభంజనం**
**-నేడు మేడారానికి సీఎం, గవర్నర్ రాక**

<ins>ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:</ins>

వీరవనితలైన సమ్మక్క సారలమ్మలు వనం నుండి జనంలోకి రావడంతో మేడారం జాతరంతా పులకరించింది. మేడారం గద్దెలపైన కొలువైన వీరవనితలైన తల్లుల దర్శనానికి కోటి మందికి పైగా భక్తజనం రావడంతో మేడారం చుట్టుపక్కల అటవీప్రాంతమంతా జనసంద్రంలా మారింది. ఎక్కడ చూసినా జనం, జనం ప్రభంజనంలా ఇసుకపోస్తే రాలకుండా భక్తులు భారులు తీరడం గత ఏడు కంటే ఈ ఏడు అధికంగా భక్తులు రావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. పోలీసు ఉన్నతాధికారుల ప్రహారాలో ఉన్నతాధికారులు, మంత్రి సీతక్క పర్యవేక్షణలో సొంత వాహనాలతో పాటు కాలినడకన, ఎడ్లబండ్లపై, ఆర్టీసి బస్సులలో జనం కిక్కిరిస్తున్నారు. జిల్లా కేంద్రాల్లోని బస్టాండులు జనంతో కిటకిటలాడుతున్నాయి. భక్తుల ప్రయాణ సౌకర్యార్ధం రాష్ట్ర ప్రభుత్వం హెలిక్యాప్టర్‌ను సదుపాయాన్ని సైతం కల్పించింది. భక్తులు హెలిక్యాప్టర్లలో సైతం మేడారానికి చేరుకుంటున్నారు. ఇప్పటికే 50 లక్షలకు పైగా మొక్కులు తీర్చుకోగా జాతర కిలో



మీటర్ల దూరాన పిల్లా పాపలతో కుటుంబాలతో తల్లుల దర్శనం కోసం భక్తులు వేచి ఉన్నారు. సమ్మక్క సారలమ్మలను పగిడిద్దరాజు, గోవిందరాజులను గిరిజన సాంప్రదాయ ప్రభుత్వ లాంచనాలతో పూజారులు బుధ, గురువారాల్లో డప్పు వాయిద్యాలతో, పోలీసుప్రహారాతో గద్దెలపైకి తీసుకొచ్చారు. సాదారణ లైన్లన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వీఐపీటు, వీవీఐపీలకు ఏర్పాటు చేసిన గ్యాలరీలు మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయాయి. శివసత్తుల పూనకాలతో కోయరాజుల వేశాదారణతో అడవిగిరిజన బిడ్డల నృత్యాలతో మేడారం మహాజాతర ప్రారంభం కాగా అటవీ ప్రాంత మంతా పండు పున్నమి వెన్నెల లాగా కాంతులతో విరజిల్లు తుంది. నేడు, రేపు తల్లుల దర్శ నార్ధం కోటి 50 లక్షలకు పైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.







జనజాతర సందోహం



















# జనజాతర మేడారం

## వనం నుండి జనంలోకి

**-గద్దెలపై కొలువైన వీరవనితలు**
**-దర్శనానికి పోటెత్తుతున్న భక్తజనం**
**-జనం జనం ప్రభంజనం**
**-నేడు మేడారానికి సీఎం, గవర్నర్ రాక**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

వీరవనితలైన సమ్మక్క సారలమ్మలు వనం నుండి జనంలోకి రావడంతో మేడారం జాతరంతా పులకరించింది. మేడారం గద్దెలపైన కొలువైన వీరవనితలైన తల్లుల దర్శనానికి కోటి మందికి పైగా భక్తజనం రావడంతో మేడారం చుట్టుపక్కల అటవీప్రాంతమంతా జనసంద్రంలా మారింది. ఎక్కడ చూసినా జనం, జనం ప్రభంజనంలా ఇసుకపోస్తే రాలకుండా భక్తులు భారులు తీరడం గత ఏడు కంటే ఈ ఏడు అధికంగా భక్తులు రావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. పోలీసు ఉన్నతాధికారుల ప్రహారాలో ఉన్నతాధికారులు, మంత్రి సీతక్క పర్యవేక్షణలో సొంత వాహనాలతో పాటు కాలినడకన, ఎడ్లబండ్లపై, ఆర్టీసి బస్సులలో జనం కిక్కిరిస్తున్నారు. జిల్లా కేంద్రాల్లోని బస్టాండులు జనంతో కిటకిటలాడుతున్నాయి. భక్తుల ప్రయాణ సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం హెలిక్యాప్టర్‌ను సదుపాయాన్ని సైతం కల్పించింది. భక్తులు హెలిక్యాప్టర్లలో సైతం మేడారానికి చేరుకుంటున్నారు. ఇప్పటికే 50 లక్షలకు పైగా మొక్కులు తీర్చుకోగా జాతర కిలో



మీటర్ల దూరాన పిల్లా పాపలతో కుటుంబాలతో తల్లుల దర్శనం కోసం భక్తులు వేచి ఉన్నారు. సమ్మక్క సారలమ్మలను పగిడిద్దరాజు, గోవిందరాజులను గిరిజన సాంప్రదాయ ప్రభుత్వ లాంచనాలతో పూజారులు బుధ, గురువారాల్లో డప్పు వాయిద్యాలతో, పోలీసుప్రహారాతో గద్దెలపైకి తీసుకొచ్చారు. సాదారణ లైన్లన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వీఐపీలు, వీవీఐపీలకు ఏర్పాటు చేసిన గ్యాలరీలు మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయాయి. శివసత్తుల పూనకాలతో కోయరాజుల వేశాదారణతో అడవిగిరిజన బిడ్డల నృత్యాలతో మేడారం మహాజాతర ప్రారంభం కాగా అటవీ ప్రాంత మంతా పండు పున్నమి వెన్నెల లాగా కాంతులతో విరజిల్లు తుంది. నేడు, రేపు తల్లుల దర్శ నార్థం కోటి 50 లక్షలకు పైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.













# సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే

<u>*తరిగొప్పుల, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :*</u>

బొత్తలపర్రె, బొంతగట్టు నాగారం గ్రామాల మధ్య ఏడుపోచమ్మ గుడివద్ద వెలసిన సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను గురువారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణలో అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ జాతర అని ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో జాతర చైర్మన్ సభావట్ రాజు, వైస్‌చైర్మన్ నామ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, ఎంపీపీ జొన్నగోని హరిత



సుదర్శన్‌గౌడ్, జడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ భూక్య జామ్‌లాల్, రవి, నునావత్ రాజు, ధరావత్ సంపత్, సంజీవ, రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

### గణేష్‌వాడ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పలకలు పంపిణీ

<u>*జనగామ టౌన్, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :*</u>



జనగామ పట్టణంలోని గణేష్‌వాడ 1 అంగన్‌వాడీ కేంద్రంలో విద్యాభ్యాసం చేసే చిన్నారులకు పలకలు పంపిణీ చేసినట్లు అంగన్‌వాడీ టీచర్ స్వరూప తెలిపారు. గురువారం అంగన్‌వాడీ కేంద్రంలో కోయల్‌కార్ చిద్వాని అక్షరాభాస్యం సందర్భంగా కోయల్‌కార్ శేషు విరాట్ జి అంగన్‌వాడీలోని చిన్నారులకు పలకలు, బలపాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

### విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

<u>*తరిగొప్పుల, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :*</u>



మండల పరిధిలోని అబ్దుల్‌నాగారం గ్రామ శివారులోగల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము హాజరై మాట్లాడుతూ నిత్యం విద్యాబోధనతో ఉపాధ్యాయులు పుసనతకాలతో కుస్తీపట్టే విద్యార్థులు తోటి విద్యార్థులకు విద్యను బోధించడంతో సంతోషించారు. స్వయం పరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులుగా పాత్రపోషించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం తరగతి గదులు, వంటగది పరిసర ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. పాఠశాలలో విద్యాబోధన సంబంధిత అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలన్నీ విద్యార్థులకు సక్రమంగా అందేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలలో భయాన్ని విడిచి ఆత్మవిశ్వాసంతో చదవాలని తెలిపారు. కార్యక్రమంలో డీసీఈబీ చైర్మన్ చంద్రభాను, రామరాజు, పాఠశాల ఎస్ఓ జి.రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

<u>*రఘునాథపల్లి, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :*</u>



మండలం లోని కోమల్లలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యుడు బొల్లెపల్లి వెంకటస్వామి(శివ) ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న స్నేహితులు అంబేద్కర్ సంఘం సభ్యులు కొయ్యడ రాజు ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ.16,800 ఆర్థికసాయంగా అందించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ వెంకటస్వామి అందరితో కలివిడిగా ఉంటూ సంఘంలో చురుకైన కార్యకర్తగా పనిచేసేవాడని, ఆయన మృతి అంబేద్కర్ సంఘానికి తీరని లోటు అన్నారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు తమవంతు సహాయంగా ఆర్థికసాయం అందించడం జరిగిందని, మున్ముందు ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఆర్థికసాయం అందించిన వారిలో కొయ్యడరాజు, బొల్లపల్లి ఎల్లస్వామి, బొల్లపల్లి రాంచందర్, గడ్డం గట్టుమల్లు, పరుశరాములు ఉన్నారు.

### భోజనకార్మికుల పెండింగ్ బిల్లులు, జీతాలు విడుదల చేయాలి

**-బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు వేముల నర్సింగం**

<u>*రఘునాథపల్లి, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :*</u>



మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, టిఫిన్ చేస్తున్న భోజన కార్మికులకు సంబంధించి నాలుగునెలల పెండింగ్ బిల్లులు, జీతాలు వెంటనే ఇవ్వాలని బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు వేముల నర్సింగం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. భోజన కార్మికుల బిల్లులు, జీతాల సమస్యలు పరిష్కరించాలని మండల ఎంఈవో కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ అధికారికి వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వేముల నర్సింగం మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, టిఫిన్ చేసిపెడుతున్న కార్మికులకు నాలుగునెలలుగా బిల్లులు, జీతాలు రాక వంట నిర్వహణ చేయలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వంట నిర్వహణకోసం అప్పులుచేసి విద్యార్థులకు వంట నిర్వహిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వ అసమర్థత, అధికారుల నిర్లక్ష్యం మూలంగా వంట కార్మికులు అప్పులపాలవుతున్నారని అన్నారు. వెంటనే భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, జీతాలు ఇచ్చి మధ్యాహ్న భోజన కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భోజన కార్మికుల మండల అధ్యక్షురాలు బిర్రు భూలక్ష్మీ, ఉపాధ్యక్షులు సువర్ణ, సోమలక్ష్మీ, నాగమణి, రేణుక, శిరీష, రేణుక, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఝాన్సీరెడ్డి

<u>*పాలకుర్తి, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :*</u>

పాలకుర్తి మండలంలోని నారబోయినగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు రెంట వెంకట్‌రెడ్డి ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్జి హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు గరగాని కుమార స్వామి, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, సీనియర్ నాయకులు నిరంజన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



### ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

<u>*దేవరుప్పుల, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :*</u>




తెలంగాణరాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మేడిపాపన్న మాదిగ, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేదాసి మోహన్ మాదిగ ఆదేశాల మేరకు గురువారం దేవరుప్పుల మండలంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకంగా నిర్మాణానికైపాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడ స్వామి మాదిగ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలకేంద్రంలో నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహంకాళి విష్ణుం, ప్రధాన కార్యదర్శిగా చింత ఉపేందర్, అధికార ప్రతినిధిగా నల్ల ప్రవీణ్ (పవన్), ఉపాధ్యక్షుడిగా బట్ట వేణు, సహాయ కార్యదర్శిగా గువ్వల ప్రదీప్, ప్రచార కార్యదర్శిగా మహంకాళి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నీరటి ప్రభాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల హాజరు శాతంను పెంచాలి

**-మండల విద్యాశాఖాధికారి వి.రత్నమాల**

<u>*చెన్నారావుపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*</u>



విద్యార్థుల హాజరు శాతంను పెంచాలని మండల విద్యాశాఖాధికారి వి.రత్నమాల అన్నారు.గురువారం చెన్నారావుపేట మండలంలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది.ఈ సందర్శనలో ప్రాథమిక పాఠశాలలు లంబాడి తండా మరియు తొర్రగుట్ల తండా పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌లను,విద్యార్థుల హాజరు రిజిస్టర్‌లను ఎఫ్ఎల్ఎస్ రికార్డ్స్ ను,మధ్యాహ్న భోజన రికార్డ్‌లను మరియు విద్యార్థుల అభ్యసన సామర్థ్యంల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని అలాగే విద్యార్థుల హాజరు శాతంను పెంచాలని సూచించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనంను అందించాలని తెలిపారు.రాబోయే వార్షిక పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని తెలిపారు. ఎంఈఓ వి.రత్నమాల, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.పాపమ్మ, ప్రధానోపాధ్యాయులు రియాజుద్దీన్, శ్రీహరి, సీఆర్పీ స్వామి, యాదగిరి పాల్గొన్నారు.

# సమ్మక్క రాకతో మద్దిమేడారం జాతర కోలాహలం

**-పోలీసుబందోబస్తు మధ్య గద్దెకు చేరిన సమ్మక్క**

**-శివసత్తుల పూనకాలతో హోరెత్తిన మద్దిమేడారం, టేకుల మేడారం**

*నల్లబెల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*





తెలంగాణ ప్రజల ఆరాధ్యదైవం సమ్మక్క సారలమ్మ జాతర గురువారం సమ్మక్కతల్లి గద్దెలకు చేరడంతో అంగరంగ వైభవంగా అట్టహాసంగా భక్తుల కోలాహలంతో మద్దిమేడారం టేకుల మేడారం మారుమ్రోగింది. శివసత్తుల పూనకాలు, గిరిజన పూజారుల ప్రత్యేక పూజల మధ్య వనదేవతలు జాతరకు ఆగమనం కాగా ఒక్కసారిగా భక్తులు పోటెత్తారు. మద్దిమేడారం జాతర పూజారులు దురిశెట్టి సమ్మయ్య-సమ్మక్క దంపతులు అమ్మవారు వస్తున్న తరుణంలో దూప దీపాలతో స్వాగతం పలికారు. సమ్మక్క తల్లిని సమీప జెండాగట్టునుండి జాతర పూజారి దురిశెట్టి నాగరాజు కుంకుమ భరణి, వేదురుచెట్టు రూపంలో గద్దెకు తీసుకొచ్చారు. అమ్మవారు గద్దెకు చేరుకున్న సమయంలో ఒక్కసారిగా భక్తులు పోటెత్తడంతో గ్రామీణ సిఐ శ్రీనివాస్, పట్టణ సిఐ రాంచందర్ స్థానిక ఎస్ఐ నైనాల నగేష్ పోలీస్ సిబ్బంది, జాతర వాలం టీర్లు కట్టుదిట్టంగా రూప్‌వేర్ ద్వారా అమ్మవారిని గద్దెలకు తీసుకొచ్చారు. అనంతరం ఒక్కసారిగా భక్తులు దర్శ నానికి పోటెత్తడంలో జాతర ప్రాంగణం భక్తుల తా కిడి తో కిక్కిరిసిపోయింది. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. జాతర చైర్మన్ గాదె సుదర్శన్‌రెడ్డి గద్దెల వద్ద వాలంటీర్లను ఏర్పాట్లు చేయించి భక్తులకు ఎలాంటి అసైకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు. టేకుల మేడారంలో సైతం జాతర చైర్మన్ నాగబోయిన సదానందం జాతర ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిమేడారం జాతర పూజారులు దురిశెట్టి నాగరాజు, హరికృష్ణ, పైడి, సువర్ణతో పాటు దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కవిత, ఇంచార్జి అధికారి బిక్షమాచారి, తహసీల్దార్ రాజేష్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యద ర్శులు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బంగారం మొక్కును సమర్పించుకున్న భక్తులు....**

వన దేవతలకు ప్రీతికరమైన బెల్లాన్ని బంగారం రూపంలో పేర్కొంటూ భక్తులు ఎత్తు



బెల్లాలను, వన దేవతలకు సమర్పించు కున్నారు. శివసత్తుల పూనకాలు, భక్తుల క్యాలైన్ అందరిని ఆకర్షించాయి. వనదేవతలైన సమ్మక్క సారక్కలు శనివారం ఉదయం వనప్రవేశం చేస్తారని జాతర పూజారులు చైర్మన్లు పేర్కొన్నారు. మొక్కుల సమర్పణ కోసం గురువారంతో పాటు శుక్రవారం మొత్తం శనివారం ఉదయం వరకు కొనసాగుతాయని వారు తెలిపారు.

## తొగర్రాయి గ్రామపంచాయతీ రికార్డుల ఆకస్మిక తనిఖీ

*దుగ్గొండి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*



మండలంలోని తొగర్రాయి గ్రామపంచాయతీ రికార్డులను ఆకస్మికంగా ఎంపిడివో అరుందతి తనిఖీ చేశారు. ముందుగా గ్రామపంచాయతీ రికార్డులను పూర్తి స్థాయిలో వ్రాయాలన్నారు. ఎంతమంది సిబ్బంది పనిచేస్తున్నారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. డంపింగ్ యార్డు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తడిచెత్త పొడిచెత్త ఎక్కడ పరితే అక్కడ వేయకుండా ప్రతి ఇంటికి ట్రాక్టర్ వస్తుంది అందులో వేయాలన్నారు. తడిచెత్త పొడిచెత్తతో వర్మి కంపోస్టు రైతులు చేసుకోవచ్చున్నారు. వరి పొలంలో వేసుకుంటే భూసారం పెంపొందిస్తుంద్నారు. వన నర్సరీలను వనసేవకులు మొక్కలను చావకుండా పెంచాలన్నారు. రాభోయే వర్షాకాలంలో ప్రతి రైతుకు మొక్కలను ఇవ్వాలన్నారు. పంచాయతీ కార్యదర్శి వాణి పాల్గొన్నారు.

## పుట్టిన రోజు వేడుకకు మాజీ ఎమ్మెల్యే

*నెక్కొండ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*

మండలంలోని సాయిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పెంతల నక్షత్ర-నవీన్‌రెడ్డి దంపతుల కుమారుడు చి.అద్వైత్‌రెడ్డి మొదటి పుట్టిన రోజు వేడుకకు నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై బాలున్ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెసిఎసిఎస్ చైర్మన్ మారం రాము, కొమ్ము రమేష్‌యాదవ్, బొల్లె బోయిన వీరస్వామి, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు పత్తిపాక మాజీ సర్పంచ్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

*నర్సంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు మండల కార్యవర్గ మీటింగ్ ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ సూజనతో గురువారం పట్టణ కార్యవర్గ మీటింగ్ స్థానిక బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బాల్నే జగన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విజయ సంకల్ప యాత్ర నర్సంపేటకు 28-2-2024 తారీఖు భారీ బహిరంగ సభ నిర్వహించడం కోసం ఇంచార్జి అంబాల రాంగోపాల్ గౌడ్ దిశ నిర్ధేశం చేయడం జరిగింది. నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరాములు పాల్గొని భారతీయ జనతా పార్టీ విజయ సంకల్ప యాత్రలో దేశ



ప్రధాని నరేంద్ర మోడీ విజయాలను ప్రజలకు వివరిస్తూ ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ నినాదాన్ని కార్యకర్తలు ప్రతి బూత్‌లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, బీజెవైఎం నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్, మహిళ నాయకులు మామిడి హైమావతి, మార్త సంధ్యారాణి, బిజెవైఎం పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు కందికొండ శ్రీను, శక్తి కేంద్ర ఇంచార్జ్ ఠాకూర్ శివంజన్ సింగ్, భూత్ అధ్యక్షులు సామల ప్రవీణ్, ఠాకూర్ విజయ్ సింగ్, కందికొండ ప్రభాకర్, తౌటం నిశాంత్, రవి, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## టెంట్ సామాగ్రి వితరణ

*నర్సంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*



నర్సంపేట మార్కండేయ కాలనీలో జరిగే ప్రతీ కార్యక్రమానికి(ఫంక్షన్) ఉచిత టెంట్ హౌస్ సామాగ్రిని వినియోగించుకోవడం కోసం గోక లీలావతి వినోద్ ఆధ్వర్యంలో గోక లీలావతి జ్ఞాపకార్థం మార్కండేయ కాలనీ వాసులకు ట్రస్ట్ అధ్యక్షులు గోక రామస్వామి టెంట్ సామాన్ వితరణ చేశారు. ఈ సందర్భంగా గోక రామస్వామి మాట్లాడుతూ గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఎన్నో రకాల సామాజిక కార్యక్రమాలను చేస్తుందని అందులో భాగంగా పద్మశాలి కులస్తులకు అండగా ఉండడం సంతోషంగా ఉందని అన్నారు. మార్కండేయ కాలనీ అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని మరిన్న కార్యమ్రాలు చేస్తూ ముందుకు పోవాలని ఆయన సూచించారు. కాలనీ వాసులకు అండదండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ కాలనీ అధ్యక్షులు ఆడపు కొమ్మాలు, ముఖ్య సలహాదారులు జడల శ్రీనివాస్, అడ్డగట్ల రవి, గొల్లపల్లి మల్లేషం, పర్ష శ్రీధర్, కొంగ రాజు, శ్రీనివాస్‌తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మేడారం వెళ్తున్న భక్తులకు మాస్కులు అందజేత

*నర్సంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*



ఏఎస్ఆర్ సేవా సంస్థ నిర్వాహకుడు ఏర్రబోయిన రాజశేఖర్ ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్టీసీ బస్టాండ్‌లో మేడారం జాతరకు వెళ్తున్న భక్తులకు నర్సంపేట పట్టణ ఎస్సై శీలం రవి మాస్కులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మేడారం జాతరకు వెళ్తున్న భక్తులు తప్పనిసరిగా మాస్కులు ధరించి చర్మ, ఎలర్జీ వ్యాధులు రాకుండా చూసుకోవాలన్నారు. సంస్థ నిర్వాహకుడు మరియు సంస్థ సభ్యులు జాతరకు వెళ్తున్న దాదాపుగా ప్రతి భక్తుడికి మాస్కులు అందేలా చూశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు బానోతు నాగరాజు, భల భక్తులు ఆదర్శ్, గట్టు నాగరాజులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో సిఏ ఎవేర్‌నెస్ ప్రోగ్రాం

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*

అమీనాబాద్ మోడల్ స్కూల్లో చార్టర్డ్ ఎకౌంటెన్సీ మీద అవగాహన సదస్సు నిర్వహించారు. దేశంలో సిఏ కోర్స్ చదివి ఉన్నత స్థానానికి చేరే అవకాశం ఉందనీ ఈ రంగంలో అపార ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని వక్తలు అభిప్రాయపడ్డారు. ఐసిఏఐ ఆధ్వర్యంలో విద్యార్థులను ఆ దిశగా సన్నద్ధపరుస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్ సిహెచ్. హరికృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ కామర్స్ అధ్యాపకులు ఎస్. రవిశంకర్, ఐసిఏఐ సభ్యులు రాజేశ్, హరికుమార్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# మానవత్వాన్ని చాటుకున్న సీఐ నరేష్ కుమార్

## -నిండు గర్భిణీని పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలింపు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే..భూపాలపల్లి మండల అటవీ గ్రామాల వెంట మేడారం జాతరకు వెళ్లే రహదారి ఉండడంతో జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల పోలీస్ యంత్రాంగం వన్‌వే చేసింది. దీంతో భూపాలపల్లి మండలంలోని అటవీ గ్రామ ప్రజలకు సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చికెన్‌పల్లి



గ్రామానికి చెందిన బొడ్డు సమత 9నెలల గర్భవతిగా ఉంది. ఆమెకు పురిటి నొప్పులు రావడంతో ఆమె బంధువులు వాహనం కోసం గంటసేపు నుండి నిరీక్షిస్తున్నారు. అంతోనే ట్రాఫిక్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ వారిని గమనించి వెంటనే తన వాహనంలో గర్భవతి బొడ్డు సమతను తన వాహనంలో భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. దీంతో సమత కుటుంబ సభ్యులు సీఐకి ధన్యవాదాలు తెలిపారు. సరైన సమయంలో వాహనాన్ని సమకూర్చి ఆసుపత్రికి వెళ్లే విధంగా సహాయపడ్డారని దాంతో సమతకు కుమారుడు పుట్టాడని తమ సంతోషాన్ని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# అక్రమ ఇసుక నిల్వలు స్వాదీనం

మొగుళ్ళపల్లి,పిబ్రవరి21,ప్రభాతవార్త :



ఇతర ప్రాంతాలకు తరలించడానికి అక్రమంగా నిల్వచేసిన ఇసుక నిల్వలను స్వాదీనం చేసుకున్నట్లు తహసిల్దార్ సునిత తెలిపారు. తహసల్దార్ తెలిపిన వివరాల ప్రకారం గురువారంమండలంలోని ఇప్పలపల్లి గ్రామ శివారులో 13 ట్రాక్టర్ల ఇసుకను రహస్య ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు నిల్వ చేసినట్టు సమాచారం రావడంతో ఆర్.ఐ సురెందర్ తనిఖీలు నిర్వహించి గుర్తించడం జరిగిందన్నారు. ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు ఇసుకను స్వాదీనం చేసుకుని, సంబం దిత పంచాయతి కార్యదర్శికి అప్పగించడం జరిగిందన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా వాగుల నుండి ఇసుకను తరలించిన,నిల్వలు చేసిన రెవెన్యు యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# జాతరలో రాజకీయాలు చేయడం సబబుకాదు

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి

మొగుళ్ళపల్లి,పిబ్రవరి21,ప్రభాతవార్త :



జాతర కమిటీ విషయాల్లో రాజకీయాలు చేయడం సబబు కాదని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి అన్నారు.గురువారం మొగుళ్ళపల్లి.. ముల్కలపల్లి గ్రామాల మధ్య జరుగుతున్న మిని మేడారం సమ్మక్క..సారలమ్మ లను దర్శించుకొని,మొక్కులు సమర్పించి,తల్లుల దీవెనలు పొందారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లుల చల్లని చూపు ప్రజలందరి పై ఉండాలన్నారు.ఎన్నికల వరకే రాజకీయాలని, అభివృద్ధి విషయంలో సమదృష్టి ఉండాలన్నారు.రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన కమిటీల్లో ఎలాంటి రాజకీయ జోక్యం చేసుకోలేదని,అధికార పార్టీ నాయకులు జాతర విషయంలో కొత్త సంస్కృతికి తెరలేపడం మంచి పద్ధతి కాదన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పోలినేని రాజేశ్వర్ రావు, జెడ్పిటిసి జోరుక సదయ్య,చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ కొడారి రమేష్,మాజీ సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి,నాయకులు దానవేణి రాములు,యార సంజీవ రెడ్డి, బెల్లం కొండ శ్యామ్ సురెందర్ రెడ్డి,ఎలేటి నర్సింహ రెడ్డి,ముడుపు రవి,గడ్డం రాజు తదితరులు పాల్గోన్నారు.

# అమ్మవార్లను దర్శించుకున్న రిటైర్డ్ ఐఏఎస్ ప్రభాకర్‌రెడ్డి, ఏపీ చీఫ్‌విప్ రామకృష్ణారెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

నిన్న రాత్రి సారలమ్మ గద్దెకు చేరుకోవడంతో దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య గంటగంటకి విపరీతంగా పెరిగిపోతుంది. అటు విఐపీలు కూడా అమ్మవార్ల దర్శనం కోసం మేడారం చేరుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం అమ్మవార్లను రిటైర్డ్ ఐఏఎస్ ప్రభాకర్‌రెడ్డి, ఏపీ చీఫ్‌విప్ రామకృష్ణారెడ్డి దర్శించుకున్నారు. ముందుగా తల్లులకు తులాభారం మసర్పించి అనంతరం అమ్మవార్ల గద్దెకు చేరుకొని మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి జాతరకు తప్పకుండా తల్లుల దర్శనానికి వస్తామన్నారు. అమ్మవార్ల శక్తి మహిమాన్వితమైనదని తెలిపారు. అమ్మవారి దీవెన కోసం దేశం నుండి వివిధ రాష్ట్రాల ప్రజల మేడారంకి రావడమే ఇందుకు నిదర్శనమన్నారు.

# 'ప్రజా సేవలో యూత్ కాంగ్రెస్'

## -జాతరకు వచ్చిన భక్తులకు చల్లని త్రాగునీరు అందజేత

మల్హర్‌రావు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మండలంలోని చిన్నతూండ్ల గ్రామపంచాయతీ పరిధిలో రెండేళ్లకు ఒకసారి అట్టహసంగా జరిగే సమ్మక్క-సారలమ్మ దుబ్బ జాతరకు వందలాదిగా తరలిచవ్చిన వివిధ గ్రామాల భక్తులకు త్రాగునీరుకి ఎలాంటి ఇబ్బంది లేకుండా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బండ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం నుంచి జాతర ముగిసే సమయం వరకు విరామం లేకుండా చల్లటి మనరల్ వాటర్‌ను భక్తులకు అందించారు. ఏర్పాటును ఎంతో స్వాగతించిన భక్తులు వీని సేవకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు లోకే సుధాకర్ రావు, లోకే సతీదేవి, కాంగ్రెస్ పార్టీ పెద్దతూండ్ల గ్రామ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి, పిఏసిఎస్ డైరెక్టర్ ఇప్ప మొండయ్య, యూత్ నాయకులు కీర్తి రాములు, గై నరేష్, గీత సాగర్ రెడ్డి, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మ జాతరలో అన్నదానం

## -పేదల ఆకలి తీర్చి కూతురిపై ప్రేమ చాటుకున్న తండ్రి

మల్హర్‌రావు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల మానేరు ఒడ్డున నిర్వహిస్తున్న సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు మహ నిత్య అన్నదానం కార్యక్రమం నిర్వహించి రోజంతా జాతరకు వచ్చిన భక్తుల ఆకలి తీర్చాడో తండ్రి. పూర్తి వివరాల్లోకి వెళితే..మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన కుక్కడపు శోహ-అశోక్ దంపతుల ఏకైక కుమార్తె శ్రీ తేజ - శ్రీకర్ష దంపతుల మొదటి వివాహ వార్షికోత్సవం సందర్భంగా నలుగురికి ఆకలి తీర్చాలనే ఉద్దేశ్యంతో జాతరకు వచ్చే వందలాది మంది భక్తులకు మహ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి ఆకలి తీర్చారు. దీంతో జాతరకు వచ్చిన భక్తులు తండ్రి ప్రేమను చూసి కృతజ్ఞత పూర్వక అభినందనలు తెలియజేసుకున్నారు.



# వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి

నల్లబెల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి శివారు మద్దిమేడారం జాతరతో పాటు గోవిందాపూర్ శివారు టేకుల మేడారం జాతరను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం సందర్శించి సమ్మక్క సారలమ్మలతో పాటు వనదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతీయ పండుగ అయిన సమ్మక్క సారలమ్మ జాతరలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించానని ఇందులో భాగంగా ప్రజలు సు:ఖ సంతోషాలతో జీవించడంతో పాటు పాడిపంట సమృద్ధిగా పెరిగి కరువు కాటకాలు రాకుండా చూడాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. వీరి వెంట నర్సంపేట డివిజన్ స్థాయి నల్లబెల్లి మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మద్దిమేడారంలో జాతర పూజారులు దురిశెట్టి సమ్మయ్య-సమ్మక్క, నాగరాజు, హరికృష్ణ, సువర్ణతో పాటు టేకుల మేడారం జాతర పూజారులు కుంజ స్వామి, వాసం తిరుపతమ్మ, సదానందం, నాగరాజు, పుష్ప, సారమ్మ, నర్సయ్యలు, ఎమ్మెల్యే దొంతికి ఘనంగా స్వాగతం పలకడంతో పాటు అమ్మవార్ల ప్రసాదాన్ని అందజేశారు. ఈ రెండు జాతరల చైర్మన్లు గాదె సుదర్శన్‌రెడ్డి, ఆగబోయిన సదానందంలు ఎమ్మెల్యే దొంతిని ప్రత్యేకంగా జాతర ప్రాంగణంలో ఆహ్వానించారు.

# జయముఖి కళాశాల అసోసియేట్ ప్రొఫేసర్ హమీద్ పాషాకి డాక్టరేట్

చెన్నారావుపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



జయముఖి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలాజికల్ సైన్సెస్ అటానమస్ కాలేజ్, జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం అసోసియేట్ ప్రొఫేసర్ అండ్ హెడ్ ఎండి.హమీద్‌పాషా గురువారం డాక్టరేట్ అందుకున్నారు. ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో డిజైన్ ఆఫన డిస్ట్రిక్ బెస్ట్ కంటెంట్ అడ్రస్బుల్ మెమొరి యూసింగ్ డబుల్ గేట్ మొస్ఫెట్ అంశంపై సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ వచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ వి.జానకి తెలిపారు. బెంగూళూరుకి చెందిన విశ్వేశ్వరయ్య టెక్నాలజికల్ యూనివర్సిటీ ఈసీ విభాగానికి చెందిన ప్రొఫేసర్ డాక్టర్ హాదీమని హెచ్‌సి పర్యవేక్షణలో పిహెచ్‌డి పూర్తి చేశారని కళాశాల ట్రెజరర్ శ్రీశంకర్‌రెడ్డి పత్రికా ప్రకటణలో పిహెచ్‌డి పూర్తి చేశారని కళాశాల ట్రెజరర్ శంకర్‌రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలిపి డాక్టరేట్ పొందిన హమీద్‌పాషాని కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ వి.జానకి, కళాశాల యాజమాన్యం, శంకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్‌రావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొని హమీద్‌పాషాని అభినందించారు.

# రైతులపై దాడి అమానుషం




మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఫిబ్రవరి22,ప్రభాతవార్త

దేశంలోనే పంజాబ్, హర్యానా బార్డర్‌లో బటిండా జిల్లా ఖనౌరి వద్ద రైతులు శాంతియుతంగా నిరసన చేస్తున్న సమయంలో బిజెపి నాయకత్వంలోని హర్యానా రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు రైతులపై రబ్బర్ బుల్లెట్‌లతో దాడులు చేయడం అనుమానుషం అని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న ఖండించారు. గురువారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులపై పోలీసులు టియర్‌గ్యాస్ గోళాలతో విచ్చలవిడిగా జరిపిన కాల్పులతో శుభకరన్ అనే రైతు మరణించాడని ఇది అత్యంత బాధాకరం అన్నారు. మోడి ప్రభుత్వం రైతులపై కాల్పులు జరుపడం ద్వారా తన క్రూర స్వభావాన్ని బయటపెట్టుకున్నారన్నారు. రెండు సంవత్సరాల క్రితమే రైతుల డిమాండ్‌లను పరిష్కరిస్తామని వ్రాతపూర్వకంగా హామి ఇచ్చి అది అమలుపరుచకుండా తిరిగి చర్చల పేరుతో మభ్యపెడుతున్నారని, హామిలను అమలు చేయాలని నిరసన చేస్తున్న రైతులపై దాడుల ద్వారా అణిచివేయాలని చూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రైతాంగ డిమాండ్‌లపై కేంద్రం ఇచ్చిన హామిలను వెంటనే నెరవేర్చాలని, కాల్పులకు బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ నాయకులు ఎస్.కె బాబు, పర్వత కోటేష్, హెచ్.లింగ్యా, సామ పాపయ్య, లక్ష్మయ్య, నిజాముద్దిన్, శ్రీను, దర్గయ్య, ముత్తయ్య, వేణు, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## వనదేవతల దీవెనలు ప్రజలపై ఉండాలి

**-జాతీయ ఉత్సవంగా పరిగణించాలని ప్రభుత్వాన్ని కోరుతాం**

**-మంత్రి పొన్నం ప్రభాకర్**

భీమదేవరపల్లి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రజలపై వనదేవతల దీవెనలు ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతరను సందర్శించి వన దేవతలకు మొక్కులు అప్పజెప్పి అనంతరం వారు మాట్లాడుతూ.. కుంభమేళంతో సమానంగా జరిగే ఆదివాసుల జాతరైన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. కానంరగెస్ పార్టీ కేంర్దంలో అధికారంలోకి వస్తే జాతీయ ఉత్సవంగా ప్రకటిబజేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమ్మక్క జాతరకు అవసరమే నిధులు సౌకర్యాలను సందర్శించే భక్తులకు అన్ని సౌకర్యాలు ప్రభుత్వ సిద్ధంగా ఉందని అన్నారు. ముల్కనూర్ సమ్మక్క 42 ఏళ్ల నుండి జరగడం స్థానిక కాంగ్రెస్ నేతలు సహకారంతో జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజిపి భారీ ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, సీఐ ప్రవీణ్, చైర్మన్ మాడుగుల వీరస్వామి, కొత్తకొండ ఆలయ ఈవో కిషన్‌రావు, ఎస్ఐ సాయిబాబు, వంగర ఎస్సై వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, కోడూరి సరోజన, కొలుగూరి రాజు, అదర రవి, చిట్టంపల్లి ఐలయ్య, మంగ రామచంద్రం, ఊస కోయల ప్రకాష్, జాతర డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కాజీపేట బ్రాంచ్ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త-సుబేదారి:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ప్రజా భవన్‌లో గురువారం రిటైర్డ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కాజీపేట బ్రాంచ్ డైరీని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ అందరూ నాకు సహాయ సహకారాలు అందించి నా గెలుపుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాజీపేట రైల్వే ఉద్యోగస్తులకు మరియు రిటైర్డ్ ఉద్యోగస్తులకు నేను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, అదేవిధంగా రైల్వే సమస్యలు, రిటైర్డ్ ఉద్యోగులకు ఏమైనా సమస్యలు ఉంటే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కాజీపేట అధ్యక్షులు కృష్ణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ నగేశ్, కార్యదర్శి సుధాకర్, కోశాధికారి చంద్రమోహన్, అసోసియేషన్ సభ్యులు మాజీ కార్పొరేటర్ రావుల సదానందం, జిల్లా అధికార ప్రతినిధి మహమ్మద్ అంకుష్ తదితరులు పాల్గొన్నారు.



# పన్ను వసూళ్లలో పురోగతి అవసరం

**-సీడీఎంఏ దివ్య దేవరాజన్**

వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

పన్ను వసూళ్లలో పురోగతి అవసరం అని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఫర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) దివ్యరాజన్ అన్నారు. మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో హైదరాబాద్ నుంచి గురువారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ నుంచి వీసీలో బల్దియాకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సీడీఎంఏ మాట్లాడుతూ పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం వహించకూడదని, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ విడుదల కంటే ముందే పన్ను వసూలు పెద్దమొత్తంలో జరగాలని అందుకు తగిన విధంగా కార్యాచరణ సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని, సెల్ఫ్ అసెస్మెంట్ నమోదులో భాగంగా సంబంధిత గృహ యజమానులు అందించిన సమాచారం ఆధారంగా తప్పుడు సమాచారం అందించిన వారికి 25సార్లు ఫెనాల్టి పడిన క్రమంలో సుమారు 365ఫైళ్లు డీమ్డ్ అప్రూవల్ కావడం జరిగిందని, అట్టి ఫైళ్లను సర్కిల్‌ల వారిగా రెవెన్యూ అధికారులు సరిచూసుకోవాలని, సెల్ఫ్ అసెస్మెంట్ ఖచ్చితత్వ సమాచార నమోదుకోసం ప్రజలను చైతన్యపరచాలని, హెల్ప్‌డెస్క్‌తోపాటు కాలనీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఇదే క్రమంలో బిల్ కలెక్టర్‌లకు ఓరియంటేషన్‌లో భాగంగా ఆన్‌లైన్ ద్వారా ఆస్తినమోదు తీరు, సమర్థంగా పన్ను వసూళ్లపై శిక్షణ ఇవ్వాలని, రెవెన్యూ అధికారులు పన్నువసూళ్లకు సంబంధించి ఆన్‌లైన్‌లో ఏదైనా సమచారం తప్పుగా నమోదైతే సరిచూసుకోవాలని, నల్లాల పన్నుచెల్లింపు దారుల జాబితాతయారు చేసుకుని చెల్లించని బకాయి దారులకు రెడ్‌నోటీసులు జారీచేయాలని, ఆస్తిపన్నుకు సమాంతరంగా నీటి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టిసారించాలని, పన్ను వసూళ్లలో అలసత్వాన్ని సహించేది లేదని, నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోకుంటే చర్యలు తప్పవని, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలలో ఎంతమంది పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహణ చెల్లించే వేతనాలు వంటి అంశాల సమాచారం మున్సిపల్ కమిషనర్‌లు ప్రత్యేక ఫార్మాలో పంపాలని, ప్రతినెల మొదటి తేదీనే వేతనాలు చెల్లించేలా చూడాలని అన్నారు. అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, డిప్యూటీ కమిషనర్‌లు రవీందర్, కృష్ణారెడ్డి, ఈఈలు శ్రీనివాస్, బీఎల్ శ్రీనివాస్‌రావు, సాంకేతిక నిపుణులు హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## రైతులపై దాడి హేయమైన చర్య

మహబూబాబాద్ రూరల్,పిబ్రవరి22,ప్రభాతవార్త

ఢిల్లీలో రైతులపై దాడి హేయమైన చర్య అని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుంచు శ్రీశైలం, విష్ణువర్ధన్‌రెడ్డిలు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ పండించిన పంటకు కనీస మద్ధతు ధరను చట్టబద్ధం చేయాలని, రుణమాఫి అమలు చేయాలన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణను మానుకోవాలని డిమాండ్ చేస్తూ ఉద్యమిస్తున్న రైతులపై లాఠీచార్జి చేసి రబ్బరు బుల్లెట్లు ప్రయోగించడం సిగ్గుచేటన్నారు. గతంలో వాహనాలతో తొక్కించి రైతుల హత్యకు కారణమైతే ఇప్పుడు పోలీసు దాడులతో ప్రాణాలు తీయించడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో ఆనాడు రైతులకు ఇచ్చిన హామిలు నెరవేర్చకపోవడంతోనే రైతులు మళ్లీ రోడ్డెక్కిన విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. వెంటనే రైతులకు క్షమాపణ చెప్పి వారి డిమాండ్‌లను నెరవేర్చాలని టిపిటిఎఫ్ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## గ్రానైట్ లారీల రవాణాపై మైనింగ్ అధికారి సుడిగాలి పర్యటన

**-మైనింగ్ అధికారి నరేష్**

మహబూబాబాద్,ఫిబ్రవరి22,ప్రభాతవార్త



జిల్లాలో గ్రానైట్ రవాణా చేస్తున్న లారీలపై జిల్లా భూగర్భ శాఖా అధికారి నరేష్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలోని తొర్రూరు, మరిపెడ , దంతాలపల్లి, మహబూబాబాద్ తదితర ప్రాంతాలలో బుధవారం రాత్రి సుడిగాలి పర్యటన చేసి గ్రానైట్ రవాణా పత్రాలను పరిశీలించారు. రవాణా పత్రాల కంటె ఎక్కువ గ్రానైట్ రాయి రవాణా చేసిన వాహనాలపై అపరాధ రుసుం వసూలు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఖనిజ సంపదను రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎంతాటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు. జిల్లాలో ఇప్పటి నుండి నిత్యం అకస్మిక తనిఖీలు చేస్తూ అక్రమ ఖనిజ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని భూగర్భశాఖ ఎడి తెలిపారు. ఎవరికైనా అక్రమ ఖనిజ రవాణా జరుగుతున్నట్లు తెలిస్తే తమకు సమాచారం తెలుపాలని చెప్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## మున్సిపాలిటి అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

**-మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటస్వామి**

మరిపెడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్త



మరిపెడ మున్సిపాలిటి అభివృద్ధికి మున్సిపల్ ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని ఇంటి పన్నులు, నల్లా పన్నులు వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సకాలంలో ఇంటిపన్నులు, నల్లాపన్నులు చెల్లించి వృత్తి, వ్యాపార లైసెన్స్‌లను రెన్యువల్ చేయించుకోవాలన్నారు. మున్సిపల్ పరిధిలో ఎవరైనా అక్రమంగా నల్లాలు, నూతన గృహాలు నిర్మిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు మున్సిపల్ చట్టానికి లొబడి నూతన గృహాలకు ఇంటి పర్మిషన్ తీసుకోవాలన్నారు. నిబంధనలు ఎవరు అతిక్రమించినా చర్యలు తప్పవన్నారు. అక్రమంగా నిర్మించిన గృహాలను తొలగించడంతోపాటు జరిమానా విదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫిసర్ అమిద్ హా, బోడ మంగిలాల్, ధరావత్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## పల్లె అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

తొర్రూరు,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి స్పష్టం చేశారు.గురువారం మండలంలోని కంటాయపాలెంలో ఈజీఎస్ నిధుల నుండి రూ.15 లక్షలు,పెద్ద మంగ్యా తండాలో రూ.5 లక్షలు,టీక్యా తండాలో రూ.5 లక్షలు సీసీ రోడ్డు నిర్మాణానికి,టీక్యా తండా గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలతో నిర్మి ంచే పలు అభివృద్ధి పనులను గురువారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమెమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు.నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని నిలబెట్టుకుంటామన్నారు.త్వరలో పాలకుర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూస్తామన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారని వివరించారు.కా ంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందన్నారు.గత ప్రభుత ్వం చేసిన అవినీతి సొమ్ముతో 20 సంవత్సరాలు సంక్షేమ పథకాలు అమలు చేయొచ్చని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేసి తీరుతుందని స్పష్టం చేశారు.ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ,రూ.500 వంట గ్యాస్ హామీలు నేరవేరబోతున్నాయన్నారు.గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.బీఆర్ఎస్ సర్కార్ నిర్వాకం వల్ల రాష్ట్రం గుల్ల అయ్యిందని విమర్శించారు.అందుకే హామీల్లో కాస్త జాప్యం నడుస్తోందన్నారు.నిరుద్యోగ భృతి మొదలుకుని డబుల్ బెడ్ రూంల వరకు అన్ని హామీలను బీఆర్ఎస్ విస్మరించిందన్నారు.అధికారం కోల్పోయాక బీఆర్ఎస్ నేతలు సహనం కోల్పోయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమ ర్శించారు.అర్హులకు మాత్రమే సంక్షేమ ఫలాలు అందుతాయని వెల్లడిం చారు.ఇచ్చిన హామీలన్నింటికి అమలు చేస్తామ న్నారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పాలకుర్తి నియో జకవర్గంలో అన్ని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి,ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,జెడ్పిటిసి మంగళలపల్లి శ్రీనివాస్,పీఏసీఎస్ కాకారాల హరిప్రసాద్,వైస్ ఎంపీపీ శ్యామ్ సుందర్ రెడ్డి,సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,హనుమాండ్ల తిరుపతి రెడ్డి,హనుమాండ్ల నరేందర్ రెడ్డి,పెదగాని సోమయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్,మండల మహిళా నాయకురాలు మాలోత్ సునీత రాజేందర్,ఆయా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోకాటి వెంకన్న,జాటోత్ సంతోష్ నాయక్,జాటోత్ సురేష్,మాలోత్ శంకర్,మండల నాయకులు విజయ పాల్‌రెడ్డి,నరేందర్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి,మెరుగు మల్లేశం గౌడ్,కొమరయ్య,కిషన్ యాదవ్,వెంకన్న యాదవ్,రామ్‌లా ల్,శ్రీకాంత్, ఉపేందర్,అంజయ ్య,తదితరు లు పాల్గొన్నారు.



## తొర్రూరు వార్త

## మేడారంలో భక్తులకు మాస్కుల పంపిణీ

ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :



మహా జాతరకు వచ్చే భక్తులకు దుమ్ము ధూళి వల్ల రోగాలు వ్యాపించకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య సేవల మరియు మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ద్వారా ఉచింతంగా మాస్కులు పంపిణీ చేస్తున్నారు. మేడారంలో ఇప్పటి వరకు 15 లక్షల మాస్కులు పంపిణీ చేశారు. రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క జాతర ఏర్పాట్ల సమీక్ష సందర్భంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టియాన, టిఎస్ఎంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.వి కర్నన్ సమక్షంలో జాతరలో పాల్గొంటున్న పారిశుధ్య సిబ్బందితో పాటు పోలీస్ శాఖ వివిధ శాఖల సిబ్బందికి ప్రజల సౌకర్యార్థం మాస్కులను ఎక్కువ మొత్తంలో సమకూర్చుకోవాలని ఆదేశించారు.

## చలో కాకినాడ సభను విజయవంతం చేయండి

నెల్లికుదురు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

జాతీయ మాలమహానాడు నేతృత్వంలో ఆంధ్ర మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహించే 'భారత రాజ్యాంగమే దళితుల ఏజెండా సభకు' మాల సహోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మాలమహానాడు పొలిట్‌బ్యూరో చైర్మెన్ అశోద బాస్కర్ పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..... భారత రాజ్యాంగమే దళితుల ఏజెండా సభకు ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్,విశిష్ట అతిథిగా జివి హర్షకుమార్,మాజీ ఎంపిలు,వివిధ రాష్ట్రాల అధ్యక్షులు పాల్గొని ప్రసంగించే ఈ సభకు అధిక సంఖ్యలో హాజరై



విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్,అశోద యాకుబ్,అశోద ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిలువెత్తు బంగారం సమర్పించిన వరంగల్ రిటైర్డు కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి

ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :



ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన ప్రస్తుత రిటైర్డు కలెక్టర్ గట్ల ప్రభాకర్ రెడ్డి మేడారం సమ్మక్క సారల్మ జాతరలో శ్రీ సమ్మక్క సారలమ్మలకు నిలువెత్తు బంగారం సమర్పించి తన మొక్కు చెల్లించుకున్నారు. తాను ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన రోజుల్లో మేడారం జాతరను ఎంతో సమర్ధవంతంగా నిర్వహించారు. జంపన్న వాగుపై బ్రిడ్జి నిర్మాణం ఆయన హయాంలో కాంట్రాక్టర్ సుదర్శన్ రెడ్డి నెల రోజుల్లో నిర్మించి రికార్డు సృష్టించారు

## ఎస్సైని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

చిన్నగూడూరు,ఫిబ్రవరి22,ప్రభాతవార్త

చిన్నగూడూరు మండల పోలీస్‌స్టేషన్‌కు ఇటీవల నూతనంగా వచ్చిన ఎస్సై ఝాన్సీని గురువారం మండల బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సైని కలసిన వారిలో బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి దారాసింగ్, గ్రామపార్టీ అధ్యక్షుడు గండి ఉప్పలయ్య, కేసముద్రం మార్కెట్ మాజీ డైరెక్టర్ పిల్లి శ్రీరాములు, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బాధావత్ సురేష్, కొమ్ము మల్లయ్య, మారసాని శ్రీను, చేపూరి నాగరాజు తదితరులు ఉన్నారు.




## ఎదురుకోళ్లతో స్వాగతం పలుకుతున్న భక్తులు

ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :

మేడారంలో సమ్మక్క సారలమ్మలకు భక్తులు ఎదురుకోళ్లతో స్వాగతం పలికి తమ భక్తిని చాటుకుంటున్నారు. జాతరకు తరలి వచ్చిన భక్తులు అమ్మవారికి ఎత్తు బంగారం, కోళ్లు, మేకలు, గొర్రెలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఎదురుకోళ్లు అనేవి ఎప్పటి నుంచో వస్తున్న ఆనవాయితీగా ప్రజలు చెప్పుకుంటున్నారు. అమ్మవారిని శాంత పరిచేందుకు కోళ్లను గాల్లోకి ఎగిరేస్తు ఎదురుచూపెడుతూ భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు.



## మేడారంలో సింగరేణి రెస్క్యూ టీంల సేవలు

ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :



మేడారం జాతరలో సింగరేణి రెస్క్యూ టీంల ఆధ్వర్యంలో భక్తులకు సేవలందిస్తున్నారు. క్యూలైన్‌లలో గద్దెల ప్రాంగణంలో అస్వస్థతకు గురైన భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 39 మందితో కూడిన సింగరేణి రెస్క్యూ టీం బృందం అందిస్తున్నారు. జాతర ప్రారంభం నుండి ఇప్పటి వరకు 120 మందికి అత్యవసర సేవలు అందించామని రెస్క్యూ టీం బృందం తెలిపారు.

## ఆదివాసీ జాతరలకు నిధులు కేటాయించాలి

### ప్రజా సంఘాల నాయకులు గుండెబోయిన రవి గౌడ్

ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :



మేడారం జాతర తిరుగవారం తర్వాత అనేక గ్రామాలలో జరిగే జాతరలకు నిధులు కేటాయించాలని ప్రజా సంఘాల జిల్లా నాయకులు గుండెబోయిన రవిగౌడ్ మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేవారు. అంకన్నగూడెంలో బాలకుమారస్వామి, రాయినీగూడెం గుట్టమీది ముసలయ్య, బావురుగొండ బంగారు వజ్జయ్య, వేలుబల్లిలోని బండని వారి ఇలావేల్పు, కొమ్మలమ్మ ఎంచగూడెం, గుండం తిమ్మాపూర్, చిక్కెల్పు జాతర, ముత్యాలమ్మ జాతరలు మేడారం తరువాత ప్రతి రెండేళ్లకోసారి జరుగుతాయని తెలిపారు. ఈ గిరిజన జాతరలను స్థానిక గిరిజనులు చందాలు వేసుకొని జరుపుకుంటారని ప్రభుత్వమే నిధులు కేటాయించాలని ఆయన కోరారు.

# సమ్మక్క చేరిన వేళ..భక్తుల ఆనందహేల

### గద్దెలపై కొలువు దీరిన సమ్మక్క తల్లి
### జనారణ్యంగా మారిన చింతలగట్టు
### దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి
### గంటల కొద్ది వాహనాల రాకపోకలకు అంతరాయం

*గూడూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*

మండలంలోని చింతలగట్టు జాతర వద్ద భక్తులు ఇన్ని రోజులుగా ఎదురు చూసిన మహా ఘట్టం రానే వచ్చింది. భక్తులకు వరాలిచ్చే సమ్మక్క తల్లి గద్దెలపై కొలువు దీరింది. తీవ్ర ఉద్వేగం, ఉత్కంఠల నడుమ సమ్మక్కతల్లి ఆగమన ప్రక్రియ మూడు గంటల పాటు కొనసాగింది. మట్టెవాడ సమీపంలోని సూర్యుని గుట్ట నుండి జాతర ప్రధాన పూజారి దారం సిద్దు ఆధ్వర్యంలో సమ్మక్క తల్లిని కుంకుమ భరిణ రూపంలో తీసుకొని రాగా అప్పటికే గద్దెలపైకి చేరిన సారాలమ్మ, పగిడిద్దరాజులతో కలిసి భక్తులు







జాతీయ రహదారిపై జాతర ప్రాంగణానికి కిలోమీటరు దూరంలో ఎదురెళ్లి స్వాగతించారు. తుడుం మోతల మధ్య శివసత్తులు, భక్తుల నృత్యాలు చేస్తుండగా బాణాసంచా పేలుస్తూ అమ్మవారికి ఘన స్వాగతం పలికారు. చింతలగట్టు జాతర ప్రాంతం గూడూరు-మహబూబాబాద్ జాతీయ రహదారిపై ఉండడంతో సమ్మక్కతల్లి ఆగమనం సందర్భంగా ఈ రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పెద్ద మేడారం జాతరకు వెళ్లే భక్తులతో పాటు వెళ్లి తిరిగి వస్తున్న భక్తుల వాహనాలు, బస్సులు పెద్దెత్తున ఈ మార్గంలో రాకపోకలు కొనసాగిస్తుండగా జాతర ప్రాంతం వద్ద ఎటూ రెండు కిలోమీటర్ల మేర రోడ్డుపై వాహనాలకు అంతరాయం ఏర్పడింది. గూడూరు సిఐ రాజునాయక్, ఎస్ఐలు నగేష్, దిలీప్‌ల ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల రాకపోకల నియంత్రణకు తీవ్రంగా శ్రమించారు. అప్పటికీ సమ్మక్క జాతర ప్రాంగణానికి చేరుకున్న రాత్రి 8 గంటల సమయంలో రోడ్డుపై ఇరు వైపులా వాహనాల రాకపోకలను అరగంటపాటు నిలిపేసారు. వందలాది మంది భక్తుల జయజయధ్వానాలు, కేరింతల మధ్య సమ్మక్క తల్లిని గద్దెకు చేర్చారు. ఇదిలా ఉండగా బుధవారం రాత్రి జగన్నాయకులగూడెం నుండి పెనక వంశీయులు, జాతర కమిటీ అధ్యక్షుడు పెనక నాగయ్య ఆధ్వర్యంలో పగిడిద్దరాజును భారీ జన సందోహం మధ్య గద్దెలకు చేర్చిన విషయం తెలిసిందే. సమ్మక్క రాకతో వనదేవతలందరు గద్దెలపై కొలువుదీరి భక్తుల దర్శనమిస్తున్నారు. వనదేవతలను దర్శించుకునేందుకు వచ్చిన జన సందోహంతో చింతలగట్టు గురువారం జనారణ్యంగా మారింది. ఎటు నాలుగు కిలోమీటర్ల మేర అడవిలో భక్తులు తమ స్థావరాలను ఏర్పాటు చేసుకొని వంటావార్పు చేసుకున్నారు.

వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

మండలంలోని వట్టెవాగు చింతలగట్టు, పాకాలవాగు గబ్బిలాలమడుగు జాతర ప్రాంగణాలను గురువారం సందర్శించిన మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డిలు వనదేవతలను దర్శించుకొని మొక్కుకున్నారు. వారి వెంట తహసిల్దార్ శ్వేత, ఎంపిడిఓ వీరస్వామి, డిఎస్పీ తిరుపతిరావు, సిఐ రాజునాయక్, ఎస్ఐ నగేష్‌లతో పాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఉన్నారు. ఇదిలా ఉండగా మాజీ మంత్రి



సత్యవతిరాథోడ్, జెడ్పీ చైర్మన్ బిందులు గురువారం రాత్రి సమ్మక్క ఆగమన సమయంలో జాతరను సందర్శించి మొక్కుకున్నారు. వారి వెంట బొద్దుగొండ మాజీ సర్పంచ్ ముక్క లక్ష్మణ్‌రావు తదితరులు ఉన్నారు.

నేడు భక్తులకు సర్వదర్శనం...

వనదేవతలను గద్దెలపైకి తరలించే ఘట్టం గురువారం నాటితో పూర్తి కాగా ఈనెల 23న వనదేవతలను భక్తులు దర్శించుకోనున్నారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన లక్షలాది మంది భక్తులు వనదేవతలను ఇప్పటికే దర్శించుకొని వెళుతుండగా శుక్రవారం కూడా తల్లులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకోనున్నారు. తలనీలాలు సమర్పించుకోవడమే కాకుండా నిలువెత్తు బంగారం కూడా భక్తులు వనదేవతలకు సమర్పించుకుంటున్నారు. శుక్రవారం అమ్మవార్ల సర్వ దర్శనం అనంతరం ఈనెల 24న వనదేవతలంతా జనాన్ని విడిచి తిరిగి వనంలోకి ప్రవేశించనున్నారు. దీంతో జాతర ముగుస్తుంది.

# గద్దెపైకి సమ్మక్క ఆగమనం

*పరకాల- ప్రభాతవార్త:*

పున్నమి వేనల్లో భక్తజనుల జయజయ ధ్వానాల మధ్య సమ్మక్క తల్లి గురువారం రాత్రి గద్దెపైకి చేరింది. తల్లులు ప్రతి రూపాన్ని ఎప్పుడు చూస్తామా అని ఎదురుచూసి అశేష భక్తజనావళి మురిసిపోయే వేళ అమ్మవారి ఆగమనంతో జాతర ప్రాంతాలతో సహా భక్తజనం పరవశించిపోయింది. సమ్మక్క తల్లి కోసం వేచి ఉన్న భక్తులు తమ కోర్కెలు తీర్చే బంగారు తల్లి గద్దెకు చేరిందని తెలిసి సంబ్రమాశ్చర్యాలతో మునిగితేలారు. పూజారులు, తమ సాంప్రదాయ పద్ధతిలో అత్యంత భక్తి ప్రవత్తులతో అమ్మలను గద్దెపై ప్రతిష్టించారు. పరకాల డివిజన్‌లో సుమారు 10కి పైగా జాతర ఉత్సవాలు జరుగుతుండగా మినీ మేడారాలుగా పేరుగాంచిన పలు ప్రాంతాల్లో భక్తుల సంఖ్య వేలల్లో ఉంటోంది. ఆత్మకూరు మండలం ఆగ్ర ˊహంపాడులో భక్త జనం పోటెత్తింది. గురువారం ఒక్క రోజు పరకాల డివిజన్ వ్యాప్తంగా లక్షలకు పైగా భక్తులు తమ ఇష్టదైవాలైన సమ్మక్క-సారలమ్మలను దర్శించ ˊుకున్నట్లు సమాచారం తల్లులను వేడుకొంటే తమ కష్టాలు తీరుతాయని.. కోరిన కోర్కెలు తీరుతాయని ప్రగాఢ విశ్వాసం భక్తులలో నెలకొని ఉంది. ఈ నమ్మకమే భక్తులను సమ్మక ˊక-సారలమ్మ జాతర బాట పట్టిస్తుండగా, భక్తుల అంచెంచల నమ్మకాన్ని నిజం చేస్తున్న తల్లులు ఇప్పటికే లక్షల సంఖ్యలో భక్తులకు ఇలవేల్పుగా మారారు. ఈ క్రమంలో పుట్టువెంట్రుకల నుండి నిలువెత్తు బంగాం ˊం(బెల్లం), వరకు తల్లులకు భక్తులు సమర్పి ంచుకుంటూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఎన్ని సౌకర్యాలు కల్పించిన భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొంత మేర ఇబ్బందులు తప్పడం లేదు. జాతర ప్రాంతాల్లో పూజా సామాగ్రి కొండెక్కి కూర్చున్నాయి. సామాన్య జనాలు ధరలను చూసి బిత్తరపోతూ ఇది సరైందికాదంటూ వాపో తున్నారు. కాగా, బుదవారం సారలమ్మ, గురువారం సమ్మక్క గద్దెలపైకి చేరుకోగా, శనివారం సాయంత్రం వరకు ఆ తల్లులు భక్తులను దర్శనమిస్తున్నారు. జాతర ప్రాంతాల్లో పోలీసు యంత్రాంగం పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టింది. పలుచోట్ల దారిమళ్లింపు చర్యలను పోలీసు అధికారులు చేపట్టారు. మొత్తానికి తల్లులు గద్దెలపైకి కొలువుదీరి భక్తజనులకు దర్శనమిస్తుండగా, ఆ తల్లుల దర్శనం చేసుకుంటూ పర వశిం చిపోతున్నారు.




## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

*గూడూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల కింద మంజూరైన ఆర్థికసహాయ చెక్కులను మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ గురువారం పంపిణి చేసారు. ఈమేరకు గూడూరు తహసిల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కొరకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అంతకు ముందు మండలంలోని దామరవంచ గిరిజన బాలుర గురుకులాన్ని ఎమ్మెల్యే మురళీనాయక్ సందర్శించి గురుకుల నిర్వహణ తీరును పరిశీలించారు. వంటశాలను సందర్శించి విద్యార్థులకు తయారు చేస్తున్న భోజన పదార్థాలను పరిశీలించారు. గురుకుల ప్రాంగణాన్ని పరిశీలించి ప్రిన్సిపాల్‌కు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్వేత, డిటి కోమల, ఆర్ఐ మల్లయ్య, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లుతో పాటు ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## కష్టపడి క్రీడాకారులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



క్రీడాకారులు తాను ఎంచుకున్న క్రీడా పట్ల అంకితభావం,కష్టపడే మనస్తత్వం,సాధించాలనే పట్టుదల కలిగి ఉన్నప్పుడు క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని హనుమకొండ డిఎంహెచ్ఓ.డాక్టర్ బి.సాంబశివరావు అన్నారు.గురువారం హన్మకొండలోని సెయింట్ పీటర్స్ విద్యాసంస్థల గ్రౌండ్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా అండర్-14 క్రికెట్ సెలక్షన్స్ జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హన్మకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావు మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణ,నిజాయితీతో క్రీడల్లో రాణించడం ద్వారా తల్లిదండ్రులకు,గురువులతో పాటు దేశానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకురావచ్చునని అన్నారు.విద్యార్థుల యొక్క మానసిక,శారీరక అభివృద్ధికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.గురువారం జరుగుతున్న అండర్-14 క్రికెట్ సెలెక్షన్‌లో ఎన్నికైన క్రికెట్ క్రీడాకారులు ఈ నెల 26న మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో జరుగు రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెట్ సెలక్షన్ పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ నారాయణరెడ్డి, క్రికెట్ అసోసియేషన్ వరంగల్ ఉమ్మడి జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ ఉదయభాను రావు, మాజీ క్రికెట్ ప్లేయర్స్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ కోదండపాణి, సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు బండారి ప్రభాకర్, డిఎస్ఎ హన్మకొండ క్రికెట్ కోచ్ మహమ్మద్ అఫ్జల్, కాకతీయ క్రికెట్ అకాడమీ కొచ్ అస్లాం, మాజీ క్రికెట్ ప్లేయర్ మట్టెడ కుమార్, సీనియర్ క్రీడాకారుడు మజార్, డిఎస్ఏ వరంగల్ క్రికెట్ కోచ్ సుమన్, చైతన్య, క్రికెట్ అకాడమీ కోచ్ చైతన్య, పిఈటి శంకర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్**

మహబూబాబాద్,ఫిబ్రవరి22,ప్రభాతవార్త

రాబోయే పార్లమెంట్ ఎన్నికల విధులను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పొరపాట్లు జరుగరాదని నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.



ఎన్నికల విధి నిర్వహణలో అధికారుల సలహాలు,

సూచనలు పాటించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి దశలో జరిగే పనులపై దృష్టి పెట్టి అవ గాహన పొందాలని, సిబ్బంది తమకు తెలియని విషయాలను అధికారుల దృష్టికి తీసుక రావాలని తద్వారా విధులను సమగ్రంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సమా వేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి వెంకట రమణ, ఎన్నికల విభాగం అధికారి తహశీల్దారు పవన్‌కుమార్, రమణి, రంజిత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

మొదటి పేజి తరువాయి :

**-ఈ ఏడాది నుండే యూనివర్సిటీ విద్యార్థులకు అడ్మిషన్‌లు**

**-జాకారంలో యూత్ ట్రైనింగ్ ఇనిస్ట్యూట్ భవనం ఏర్పాటు**

**-ఎన్నికల తరువాత శాశ్వత భవన నిర్మాణానికి భూమిపూజ**

మేడారం, ప్రభాతవార్త ::

ఏజెన్సీ ప్రజలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు గాను కేంద్ర ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్ని విధాలుగా చర్యలు చేపట్టాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం మేడారాన్ని సందర్శించి సమ్మక్క సారలమ్మ దేవతలకు పూజలు చేసి మొక్కులు సమర్పించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ .. మేడారంకు అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు వచ్చే విధంగా మోడీ ప్రభుత్వం బంగారు బాటలు





వేసిందన్నారు. అంతేకాకుండా సెంట్రల్ యూనివర్సిటీకి సమ్మక్క సారలమ్మ దేవతల నామకరణం చేస్తున్నారని తెలిపారు. ఏజెన్సీ ప్రజలు పేద విద్యార్థులు అయినందున ఈ యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదివి విద్యావంతులు కావాలని దేశ ప్రగతికి దోహదపడాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. అంతేకాకుండా ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న యూనివర్సిటీ చదువు కోసం విద్యార్థులకు మంచి అవకాశాన్ని కల్పించామన్నారు. ఈ ఏడాది నుండే యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థులకు అడ్మిషన్‌లు కూడా ప్రారంభించినట్లు తెలిపారు. తెలంగాణతో పాటు మారుమూల ప్రాంతాలైన అన్ని రాష్ట్రాల నుండి అన్ని వర్గాలకు చెందిన విద్యార్థులు ఈ యూనివర్సిటీలో చదువుకోవచ్చునని అన్నారు. ములుగు జిల్లాలోని జాకారంలో యూత్ ట్రైనింగ్ ఇన్సిట్యూట్ భవనం ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ యూనివర్సిటీకి ముఖ్య సలహదారులుగా హైద్రాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ నుండి ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. ఎన్నికల తరువాత శాశ్వత భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తారని అన్నారు. ఇప్పటికే 337 ఎకరాల భూమిని సేకరణ చేశామని, మిగతా భూమి కోసం సర్వే చేస్తున్నారని తెలిపారు. యూనివర్సిటీలోని భవనాల నిర్మాణానికి ప్రధానమంత్రి మోడీ రూ.900ల కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట



హైద్రాబాద్ వరంగల్ నగరాలకు చెందిన పార్టీ శ్రేణులు, ముఖ్య క్యాడర్, జిల్లా నాయకులు, తదితరులు ఉన్నారు.

## మేడారంలో బ్యాటరీ కారు సేవలు

ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :



మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో బ్యాటరీ కార్లు సేవలందించాయి. దివ్యాంగులు, వృద్దుల కోసం బ్యాటరీ కారును అధికారులు వినియోగించారు. బ్యాటరీ కారు పనితీరును ట్రయల్ రన్ ద్వారా దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్ కుమార్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు.

## మేడారం భక్తులకు మాస్కుల పంపిణీ

కాజీపేట, ప్రభాతవార్త :




మేడారం వెళ్తున్న భక్తులకు వడ్డేపల్లి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం మాస్కులు పంపిణీ చేశారు. కాజీపేట రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్‌స్టేషన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మేడారం వెళ్లే భక్తుల ఆరోగ్యం దృష్ట్యా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఏ.రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.రమేష్, ఎన్.సారయ్య, కొండ్ర శంకర్, రత్నాకర్, దయాకర్, తిరుపతి, ఎమ్మార్వో రవీందర్‌రెడ్డి, సుధా కర్‌రెడ్డి, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట టూ మేడారానికి హెలికాప్టర్ సేవలు

కాజీపేట, ప్రభాతవార్త :



ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరైనా మేడారం జాతరకు భక్తులు పోటెత్తు తున్నారు. ఆర్టీసీ బస్సులు కిటకిటలాడుతున్నాయి. ప్రైవేటు వాహ నాలు పరుగులు తీస్తున్నాయి. ఈ క్రమంలో హెలిక్యాప్టర్‌లో మేడారం జాతరకు వెళ్లడానికి భక్తులు మొగ్గు చూపు తున్నారు. ఈ భక్తుల కోసం కాజీపేట ఫాతిమా నగర్‌లోని సెయింట్‌గ్యాబరల్ పాఠశాల మైదనంలో హెలిపాడ్‌ను ఏర్పాటు చేశారు. ఆ హెలిపాడ్ నుంచి భక్తులు మేడారానికి తరలివెళ్తున్నారు. ఒక్కొక్కరికి రూ.2899 చార్జి వసూలు చేస్తున్నారు. హెలికాప్టర్ సేవలు ఉపయోగిచుకునే భక్తులు స్లాట్‌ను ఫోన్ నంబర్ 748342752, 940039999లో బుక్ చేసుకోవాలని ఏవియేషన్ అధి కారులు తెలిపారు.

## మేడారానికి వీఐపీల తాకిడి

**నేడు సీఎం, గవర్నర్, కేంద్ర మంత్రి అర్జున్‌ముండా రాకా**

వరంగల్, ప్రభాతవార్త :

మేడారంలో వనదేవతలు సారలమ్మ, గోవిందరాజు, పగిద్దరాజులు గద్దెలపైకి రావడంతో భక్తులు లక్షలాదిగా వస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో పూజరులు ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించిన అనంతరం గద్దెలకు చేర్చారు. దీంతో గురువారం ఉదయం అమ్మవార్ల దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఇప్పటికే 80లక్షలపై భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని అధికారులు చెబుతున్నారు. సామన్య భక్తులతో పాటు వీఐపీల తాకిడి కూడా పెరిగింది. గురువారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే మానుకోట ఎంపీ మాలోతు కవిత, కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్‌తో పాటు పలువురు రాజకీయ, వివిధ రంగాలకు చెందన వీఐపీలు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

**మధ్యాహ్నం 12 గంటలకు సీఎం..**

మేడారం జాతరకు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వస్తున్నారని మంత్రి సీతక్క తెలిపారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరలు పాల్గొంటారని చెప్పారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర రాజన్ మేడారం అమ్మవార్లను దర్శించుకుంటారని చెప్పారు. అలాగే కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండా కూడా మేడారం చేరుకుని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటారని మంత్రి సీతక్క తెలిపారు.

## మేడారంలో మంచినీటి కోసం భక్తుల ఇబ్బందులు

మేడారం (గణపురం), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :

మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులు త్రాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆవరణలో మంచినీటి నల్లాలు తక్కువ మోతాదులో ఏర్పాటు చేయడంతో భక్తులు త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతరలో వ్యక్తులు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌లో ఒక్క వాటర్ క్యాన్‌కు రూ.100లు పెట్టి కొనుగోలు చేసుకుంటున్నారు. దీంతో జాతరకు వచ్చిన ప్రజలు మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.



## జంపన్నవాగులో యువతి యువకుల కోలహాలం

మేడారం (గణపురం), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :

తెలంగాణ కుంభమేళా మేడారం జాతరలో జంపన్నవాగు వద్ద భక్తుల రద్దీతో సందడి సందడిగా మారింది. జంపన్నవాగు వద్ద యువతి, యువకులు విన్యాసాలు చేస్తూ బ్లూటూత్‌తో, డప్పు చప్పులతో పాటలు పెట్టుకుని డ్యాన్స్‌లు చేస్తూ సంబురాలు జరుపుకుంటున్నారు. అదేవిధంగా శివశక్తుల పూనకాలతో సమ్మక్క సారలమ్మలను తలుచుకుంటూ అమ్మవార్లకు మొక్కులను చెల్లించుకుంటున్నారు.



